# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 269, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 13 - డిసెంబర్ - 2024


## రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి



2

- రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటున్నారని విమర్శ
- గిరిజన రైతులు జైళ్లలో ప్రాణాపాయస్థితిలో ఉన్నారని ఆవేదన
- రైతుకు ఛాతినొప్పి వస్తే వైద్యం విషయంలో అలసత్వం వహించారని ఆగ్రహం

## సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్

మరికొన్ని రోజుల్లో క్రిస్మస్

మేనత్తతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్

సందడిగా వైసీపీ ప్రధాన కార్యాలయం





తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ జగన్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ మేనత్త వైఎస్ విమలమ్మ, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బి.జాన్ వెస్లీ, పాస్టర్ టి.ఎస్.ఆర్ ప్రసాద్ రెడ్డి (కవితం), పాస్టర్ జీవన్ కుమార్ (ఏపీపీఎఫ్, ఏలూరు), బిషప్ రెబ్బ ఇమ్మాన్యుయేల్ (రేపల్లె), రెవరెండ్ వి.కే.జేమ్స్ కుంపట్ల (ఏడిఎఫ్, విశాఖపట్నం), రెవరెండ్ ఎన్.ఐ.సోలోమన్ రాజు (వరల్డ్ విజన్, అవనిగడ్డ), రెవరెండ్ డి.రాజశేఖర్ (ఎన్‌బిఎమ్, నెల్లూరు), రెవరెండ్ ఎం.సుధాకర్ పాల్ (సీఎంసీ, వైజాగ్), రెవరెండ్ విజయ్ కిషోర్ (కడప), రెవరెండ్ మనోజ్ బాబు (తణుకు), బిషప్ శ్రావణ్ కుమార్ (కోనసీమ జిల్లా), పాస్టర్ శ్రావణ్ (తూర్పు గోదావరి), పాస్టర్ గెరా హనోక్ (ఏఐసీసీ ప్రెసిడెంట్), బ్రదర్ కమలాకర్ (ఏఐసీసీ, విజయవాడ), పాస్టర్ కే.ఎలిషా (గణపవరం), పాస్టర్ జాషువా మూర్తి (విజయవాడ), పాస్టర్ మోజెస్ (విజయవాడ), జేసు రత్నాకర్ (మెజిస్ట్రేట్, గుంటూరు), బ్రదర్ వై.ప్రసాద్ బాబు (విశాఖపట్నం) పాల్గొన్నారు.

2లో

## నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి



2లో

- మానవ వనరుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అంతర్జాతీయ విద్యాసంస్థలకు దీటుగా కరిక్యులమ్ లో మార్పులు చేయాలని సూచన
- కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో విద్యారంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నిర్దేశం

అమరావతి : నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధి కారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ మిగతా..2లో

## ఛత్తీస్ గఢ్ లో మరోసారి కాల్పుల మోత...
## 12 మంది మావోయిస్టుల మృతి



2

అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్

భద్రతా బలగాలకు ఎదురుపడిన నక్సల్స్

మావోయిస్టులకు మరోసారి తీవ్ర నష్టం

కొనసాగుతున్న యాంటీ నక్సల్ ఆపరేషన్

## 60 ఏళ్లలో సాధించలేనిది..
## రెండు దశాబ్దాల్లో సాధించాం: కేంద్ర మంత్రి



2

న్యూఢిల్లీ :భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మిగతా..2లో

## అదంతా మోదీ క్రెడిటే.. భారత ప్రధానిపై
## రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు...



2

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. మిగతా..2లో

## 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్'కు కేంద్ర కేబినెట్ ఆమోదం




2

- మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

# మార్పు మొదలైంది..
# గత ఆనవాళ్లు కనిపించకూడదు: చంద్రబాబు

## ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దు

- రాష్ట్రంలో నెలకొన్న చీకట్లు నెమ్మది నెమ్మదిగా తొలిగిపోతున్నాయి
- కలెక్టర్ సదస్సు తొలిరోజు ముగింపు సందర్భంగా ఆయన సుదీర్ఘ ఉపన్యాసం
- గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పైనే అప్పులు, బకాయిలు మిగిల్చి వెళ్లిందని సీఎం చంద్రబాబు
- రెండేళ్ల పాటు రాష్ట్రానికి(2026 వరకు) వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ఆగ్రహం వ్యక్తం



న్యూఢిల్లీ : రాష్ట్రంలో మార్పు మొదలైందని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ సదస్సు తొలిరోజు ముగింపు సందర్భంగా ఆయన సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు కూడా చేశారు. రాష్ట్రంలో నెలకొన్న చీకట్లు నెమ్మది నెమ్మదిగా తొలిగిపోతున్నాయని.. తెలిపారు. ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని.. ఇక, రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్టర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు: నారా లోకేశ్




2లో

- అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్ పై దృష్టి సారించాలని వెల్లడి
- మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ

## మోహన్ బాబుకు రాజాసింగ్ కీలక సూచన



2

- జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై రాజాసింగ్ స్పందన
- ఇంటి గొడవలు ఇంటికే పరిమితమైతే మంచిదన్న రాజాసింగ్
- గాయపడిన జర్నలిస్టును పరామర్శించాలని సూచన

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

రాయలసీమ, దక్షిణ కోస్తాలో వర్షాలు



2లో

అమరావతి: బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీనిపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అనిత అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లు, కొండచరియలు ఉండే ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక సందేశాలు పంపాలని సూచించారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో బలహీనపడుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది.

# కేసీఆర్ ఓకే.. కేటీఆర్ నాట్ ఓకే..

స్పీచుల్లో ఆయన విసిరే చలోక్తులు, సామెతలు, ఆయన మాట తీరు అంటే ప్రజలకు ఎంతగానో ఇష్టం

కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెడుతున్నది

కేసీఆర్ వారసత్వంతో కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు

ఇటీవల చాలాకాలం తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

కేటీఆరే బయటకు రావాలని జనం కోరుకుంటున్నారని స్పష్టం



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారు. ఏడాది కాలంగా ఆయన ప్రజలకు దూరంగానే ఉంటున్నారు. కానీ.. ఆయన ఇమేజీ అయితే ఏ మాత్రం తగ్గలేదని తెలుస్తోంది. ఎందుకంటే కేసీఆర్ మిగతా..2లో

# ఛత్తీస్ గఢ్ లో మరోసారి కాల్పుల మోత... 12 మంది మావోయిస్టుల మృతి

హైదరాబాద్ : ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ కు మరోసారి భారీ నష్టం జరిగింది. ఇవాళ జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోలకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. నారాయణపూర్, దంతెవాడ, జగదల్ పూర్, కొం డగావ్ జిల్లాల్లో భద్రతా బలగాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ లో భాగంగా కూంబింగ్ నిర్వహించాయి. ఈ నేపథ్యంలో, తెల్లవారుజామున 3 గంటలకు భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు కూడా కాల్పులు ప్రారంభించాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఇప్పటిదాకా 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# 60 ఏళ్లలో సాధించలేనిది.. రెండు దశాబ్ధాల్లో సాధించాం: కేంద్ర మంత్రి

మొదటి పేజి తరువాయి

మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

# అదంతా మోదీ క్రెడిటే.. భారత ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు...

మొదటి పేజి తరువాయి

భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని.. మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు.. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా.. ఆయన చొరవ గొప్పది... అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి.. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము.. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. "భారత్‌ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు.. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అంటూ పేర్కొన్నారు. "అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది.. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం" అని పుతిన్ నొక్కిచెప్పారు.. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు. భారతదేశం డైనమిక్ గ్రోత్ మరియు హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా %-% భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం.. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది.. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచవ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది..

# రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి

హైదరాబాద్ : లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకొని విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారని... ఇక్కడ రైతులకు బేడీలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల కేసులో నిందితుడు, రైతు ఈర్యా నాయక్‌ను ఛాతినొప్పి రావడంతో అతనిని సంగారెడ్డి జైలు నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో అతని చేతికి బేడీలు వేశారు. ఈ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన రైతులు జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి నిజంగానే హృదయం ఉంటే, గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు బేడీలు వేయడమంటే రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి నిదర్శనమన్నారు. రైతుకు ఛాతినొప్పి వస్తే వైద్య సాయం అందించడంలో అలసత్వం చూపారని మండిపడ్డారు. ఈర్యా నాయక్‌తో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా బాగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తమ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నారు. గుండెపోటు వచ్చిన రైతును ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకు రావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమన్నారు.ం

# 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల(వన్ నేషన్ - వన్ ఎలెక్షన్)కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమిలికి ఆమోదముద్ర వేసింది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశంలో వేర్వేరుగా ఎన్నికలు జరుగుతుండటం... దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందని ఎన్డీయే ప్రభుత్వం తొలి నుంచి వాదిస్తున్న సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృ త్వంలో అత్యున్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 18,626 పేజీల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. తొలి దశలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని... ఆ తరువాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

# మోహన్ బాబుకు రాజాసింగ్ కీలక సూచన



న్యూఢిల్లీ : జల్ పల్లిలోని తన నివాసం వద్ద ఒక జర్నలిస్టుపై సినీనటుడు మోహన్ బాబు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో గాయపడ్డ జర్నలిస్టు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు కూడా నమోదయింది. ఈ నేపథ్యంలో బీజేపీ గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ... మోహన్ బాబుకు కీలక సూచనలు చేశారు. కుటుంబ గొడవల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుందని రాజాసింగ్ చెప్పారు. మోహన్ బాబు కుమారుడు ఆహ్వానించడం వల్లే వారి నివాసంలోకి జర్నలిస్టులు ప్రవేశించారని అన్నారు. మీ కుటుంబ గొడవలు మీ ఇంటి వరకు పరిమితమయితే మంచిదని మోహన్ బాబుకు రాజాసింగ్ సూచించారు. ఇంటి సమస్యలను పబ్లిక్ లో పెట్టడం వల్లే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. జర్నలిస్టుపై దాడి ఘటనను ఇలాగే వదిలేస్తే సమస్య మరింత తీవ్రమవుతుందని అన్నారు. మీ వైపు నుంచి పొరపాటు జరిగిందని గమనించి క్షమాపణలు చెప్పడం మంచిదని హితవు పలికారు. గాయపడిన జర్నలిస్టును పరామర్శించడం కూడా ఉత్తమమని అన్నారు. మీడియా ఒక వ్యక్తిని హీరో చేయగలదని... అదే సమయంలో జీరోగా కూడా చేస్తుందని చెప్పారు.

# షార్ట్ లిస్ట్ రెడీ.. సంక్రాంతికి విడుదల..!



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు వేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం..సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికే ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

# మార్పు మొదలైంది.. గత ఆనవాళ్లు కనిపించకూడదు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పైనే అప్పులు, బకాయిలు మిగిల్చి వెళ్లిందని సీఎం చంద్రబాబు చెప్పారు. అంతేకాకుండా.. రెండేళ్ల పాటు రాష్ట్రానికి(2026 వరకు) వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తవ్వుతున్న కొద్దీ గత ప్రభుత్వ లోపాలు కనిపిస్తూనే ఉన్నాయన్నారు. విధ్వంసం తాలూకు ఆనవాళ్లు ఇప్పటితో పోయేలా లేవని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామన్నారు. సంక్షేమం-అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. దేన్నీ వదల్లేదు.. గత పాలకులు రాష్ట్రంలో దేన్నీ వదల్లేదని.. అన్నింటినీ ధ్వంసం చేశారనిసీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని అన్నారు. అయితే.. కూటమి సర్కారు వచ్చాక అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామన్నారు. రహదారుల నిర్మాణం నుంచి పలు ప్రాజెక్టుల దాకా - పీ-4 - పాలసీ, జీరో పోవర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం, రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు వివరించారు. కూకటి వేళ్లతో సహా తొలగించండి : ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ ఆనవాళ్లు ఎక్కడా కనిపించ కూడదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందన్నారు. ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాలని దిశానిర్దేశం చేశారు. - ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దు%--% అని తేల్చి చెప్పారు. ఈ సమయంలో సమావేశ మందిరం నిశ్శబ్దం అయిపోవడం గమనార్హం. అందరూ మౌనంగా నిశ్చేష్టులై.. చంద్రబాబు వంకే చూస్తూ.. ఉండిపోయారు. అంటే.. చంద్రబాబు ఎంత ఆగ్రహంతో ఈ మాటలు అని ఉంటారనేది ఆలోచించుకోవచ్చు.

# ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు: నారా లోకేశ్

అమరావతి : గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం. అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

# 'లగచర్ల' రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడంపై తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : లగచర్ల దాడి కేసులో నిందితుడు ఈర్యా నాయక్‌కు ఛాతీ నొప్పి రాగా... అతనిని జైలు నుంచి ఆసుపత్రికి తరలించే సమయంలో చేతికి బేడీలు వేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈర్యా నాయక్ సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. జైల్లో వైద్య పరీక్షల సమయంలో అతనికి ఛాతిలో నొప్పి వచ్చింది. దీంతో అతనిని తొలుత సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రైతుకు గుండెపోటు రావడంతో పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో అతనికి చికిత్స అందిస్తున్నారు. ఈర్యా నాయక్‌కు బేడీలు వేసి తీసుకుపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఈర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

# నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి

మొదటి పేజి తరువాయి



విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రేడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

# కేసీఆర్ ఓకే.. కేటీఆర్ నాట్ ఓకే..

మొదటి పేజి తరువాయి



ఎప్పుడెప్పుడు బయటకు వస్తారా అనే ఎదురుచూస్తనే ఉన్నారు ఇంకా ఆయన అభిమానులు. తెలంగాణ ప్రజలు సైతం ఆ మూమెంట్ కోసం చూస్తున్నారు. / ఎన్నికల్లో ఓటమి తరువాత గులాబీ బాస్ బాత్‌రూంలో జారి పడ్డారు. ఆ తరువాత తుంటి ఆపరేషన్ జరిగింది. ఆయన అనారోగ్యం నుంచి కోలుకోవడానికి సుమారు నెలన్నర సమయం పట్టింది. ముఖ్యంగా ఉద్యమ కాలం నుంచే కేసీఆర్‌కు అభిమానులు ఎక్కువ. స్పీచుల్లో ఆయన విసిరే చలోక్తులు, సామెతలు, ఆయన మాట తీరు అంటే ప్రజలకు ఎంతగానో ఇష్టం. ఆయన ప్రసంగం వస్తుందంటే జనాలు టీవీలకు అతుక్కుపోతుంటారు. ఇక ఇంటి బయట ఉన్నోళ్లు యూట్యూబ్‌లు ఓపెన్ చేసి మరీ కేసీఆర్ స్పీచ్ చూస్తుంటారు. ఎందుకంటే ఆయన పంచ్‌లు, చమత్కారం, కౌంటర్లు, విమర్శలు అలా ఆకట్టుకునేవి. కానీ.. వయసు మీద పడుతుండడం.. అనారోగ్యం కారణాల వల్ల కాస్త గ్యాప్ ఇస్తూ వచ్చారు. అయినప్పటికీ కూడా ప్రజలు ఇంకా ఆయన కోసం పరితపిస్తూనే ఉన్నారు. ఒకప్పుడు ఆయన మీడియా సమావేశాలకు చానల్స్‌లలో వచ్చిన రేటింగ్స్ అంతా ఇంతా కావు. కేసీఆర్ వారసత్వంతో కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ముందు నుంచి దూకుడుగా వ్యవహరిస్తారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. దాంతో ప్రజలు సైతం పెద్దగా ఆదరించాలని అనుకోవడం లేదు. తండ్రి వారసత్వంతో రాజకీయాల్లో సత్తా చాటినప్పటికీ.. మంత్రిగా కొనసాగినన్ని రోజులు అందరికీ కలిసే పరిస్థితి ఉండేది కాదన్న వాదన ఉంది. అంతేకాకుండా.. కొంత మందిని మాత్రమే చేరదీశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నుంచి కేసీఆర్ బయటకు రావడం లేదు. అప్పటి నుంచి పార్టీని కేటీఆర్ ముందుకు నడిపిస్తున్నారు. అది కూడా ఫాంహౌజ్ నుంచి కేసీఆర్ ఇస్తున్న డైరెక్షన్లతోనే ఆయన ముందుకు సాగుతున్నారు. అయితే.. రేవంత్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి కేటీఆర్ ప్రభుత్వంపై ఏదో ఒక బురద జల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. నిత్యం ఏదో ఒక సాకు చెబుతూ మోకాలడ్డుతున్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతీ పథకానికి అడ్డు తగులుతూనే ఉన్నారు. ఏదో ఒకటి అందులో లోపాలను వెతుకుతూ ప్రజల్లో మైలేజీ తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ.. అవి అన్నీ కూడా బోల్తాకొడుతున్నాయి. హైడ్రా విషయంలో కావచ్చు.. లగచర్ల భూముల విషయంలో కావచ్చు.. ఇలా ప్రతీ దాంట్లోనూ విమర్శలు చేస్తూ దొరికిపోతున్నారు. కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెడుతున్నది. దీంతో కేటీఆర్ ఏదో చేయాలనుకుంటే అది ఏదో అయి కూర్చుంటున్నది. అందుకే.. బీఆర్ఎస్ పార్టీలోనూ కేటీఆర్ వైఖరిపై విమర్శలు వస్తున్నట్లు టాక్ నడుస్తున్నది. అనవసరంగా ఏదో ఒక అంశాన్ని తెరమీదకు వచ్చి.. బీఆర్ఎస్ పార్టీనే చివరకు ఇరుకున పడేస్తున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అందుకే.. పార్టీని నడిపించడం కేటీఆర్ వల్ల కాదంటూ బాహాటంగానే కార్యకర్తలు చర్చించుకుంటున్నారని తెలుస్తోంది. పార్టీకి పూర్వ వైభవం కావాలంటే కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి రావాలని కోరుకుంటున్నారు. దీనికి సైతం ఉదాహరణలు చూపుతున్నారు. ఇటీవల చాలాకాలం తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. దీనిని మీడియాలో చాలా వరకు హైప్ వచ్చింది. అదే సమయంలో కేసీఆర్ మీడియా ముందుకు వస్తారేమోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ.. ఆయన రాలేదు. అయినప్పటికీ కేసీఆర్ సమావేశంపై వచ్చిన బ్రేకింగ్స్ చాలా వరకు అబ్జర్వ్ చేశారు. తిలకించారు కూడా. అయితే.. అదే సందర్భంలో ఈ మధ్య కేటీఆర్ ఓ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. కానీ.. ఆ ఇంటర్వ్యూని పెద్దగా ఎవరూ ఆదరించలేదు. పెద్దగా ఎవరూ తిలకించలేదు కూడా. అటు యూట్యూబ్‌లోనూ పెద్దగా ట్రెండ్ అవ్వలేదు. పెద్దగా వ్యూస్ కూడా రాలేదు. దానికి రేటింగ్ కూడా అంతగా కనిపించలేదు. అదే.. కేసీఆర్ వీడియో రిలీజ్ చేస్తే మాత్రం రెట్టింపు ఆదరణ లభిస్తోంది. అందుకే.. కేటీఆరే బయటకు రావాలని జనం కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు, ఉదయగిరి అభివృద్ధి కాకర్లకే సాధ్యం : డాక్టర్ వేముల మల్లికార్జున





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): వైసిపి పాలనతో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర ఆర్థిక స్థితిని, ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టగలిగే సామర్థ్యం అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమని టిడిపి యువ నాయకులు వేముల మల్లికార్జున అన్నారు. అలాగే మెట్ట ప్రాంతమై, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకురాగల సామర్థ్యం ఉన్న యువ నాయకుడు కాకర్ల సురేష్ కే సాధ్యం అని అన్నారు. ఉదయగిరి ప్రాంత ప్రజలకు అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తూ, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య సదుపాయాలు కల్పిస్తూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి తనపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నాడని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గ స్థితిగతులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కాకర్ల ఈపాటికి తెలియపరచడం జరిగింది. నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించడం వలన నియోజకవర్గంలో భారీ స్థాయిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం,మంచినీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగుతుందని ఆయన అన్నారు.సిమెంటు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వేములవరికుంటపాడు మండలంలోని నల్లబోతుల వారి పల్లిలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన టిడిపి యువ నాయకులు డాక్టర్ వేముల మల్లికార్జున. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన నుంచి టిడిపి అభివృద్ధి పాలన మొదలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోనుగుపాటి వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న దారపనేని, అడుసుమల్లి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు దారపనేని అంకయ్య ధర్మపత్ని కొండమ్మ దంపతుల ఏకైక కుమారుడు పృధ్వి, మండలంలోని కోడిగుంపల గ్రామస్తులు పోనుగుపాటి రమణయ్య (టీచర్) రత్తమ్మ కుమార్తె సాహితి ల నిశ్చితార్థ వేడుకలు కోడిగుంపల గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు పాల్గొని వధువును అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోడి గుంపుల గ్రామ సర్పంచ్ పోనుగుపాటి చెన్నమ్మ, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పోనుగుపాటి మాల్యాద్రి, సంధి రెడ్డి మాలకొండయ్య, లక్ష్మీదేవి దంపతులు, కాకొల్లు వెంకటేశ్వర్లు, అనసూయ దంపతులు, అడుసుమల్లి నరసింహులు కొండమ్మ దంపతులు, గొడుగులూరి నరసింహులు, మాలకొండ రాయుడు, సంధి రెడ్డి బాబి, సంది రెడ్డి మాలకొండయ్య, చెంచమ్మ దంపతులు, దుద్దుకూరి యోగానంద్, దుద్దుకూరి మల్లికార్జున, గల్లా చెన్నయ్య, ఇరిగినేని ప్రసాద్, దారపనేని రాజేంద్రప్రసాద్, దారపనేని దేవరింటి కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, పోనుగుపాటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, ఇరిగినేని వారి కుటుంబ సభ్యులు, సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, భారీ సంఖ్యలో హాజరై కోడిగుంపల గ్రామంలో నిశ్చితార్థ సంబరాల్లో పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు అమ్మ ఏజెన్సీస్ అధినేత దర్శి వాసు నూతనంగా నిర్మించి ప్రారంభించిన గృహప్రవేశ



కార్యక్రమంలో పాల్గొని దర్శి వాసు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు.

## శ్రీశ్రీ వల్లూరమ్మ అమ్మవారి సేవలో పాల్గొన్న ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీ వల్లూరమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు.

## మఠం షాపులను పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు.




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం నెల్లూరు రోడ్డు నందుగల బ్రహ్మంగారిమఠం నకు చెందిన షాపుల ను పరిశీలించి నిర్వాహకులు నారాయణ



తో పలు వివరాలు చర్చించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏం పానకాలరావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో గిరిరాజు నరసింహబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రతి అడుగు స్థలం దేవాదాయ శాఖకి చెందుతుందని వారన్నారు. పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందుగల 329 /2,3 సర్వే నంబర్ లో గల దేవస్థాన భూములకు హద్దురాళ్ళను ఏర్పాటుచేసి ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడిక్యూర్ హాస్పిటల్ అధినేత శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): డాక్టర్ పోతురాజు శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన మెడికూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని



హాస్పిటల్ అధినేత పోతురాజు శ్రీనాథ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ డాక్టర్ శ్రీనాథ్ పుట్టి పెరిగిన ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పామూరు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మెడిక్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):డాక్టర్ పి శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్



ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ పామూరు మండలంలోని వెంకటాపురం అనే చిన్న గ్రామం నుంచి ఇంత గొప్ప స్థాయికి ఎదిగిన శ్రీనాథ్ మన ప్రాంత ప్రజలకు ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి వెంకటేష్ మిత్రులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు




ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పులివెందుల శాసనసభ్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని ఆయన క్యాంపు కార్యాలయంలో




మర్యాదపూర్వకంగా కలిసిన పామూరు మండల వైసీపీ కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, వగ్గంపల్లి వైసీపీ నాయకులు ఎలికా అచ్చయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వ అనాలోచిత విధానాలను, సిద్ధాంతాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని జగన్మోహన్ రెడ్డి వీరికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మెడిక్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పలపాటి, మెంటా



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): డాక్టర్ పి శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపిన పామూరు పంచాయతీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, టిడిపి యువ నాయకులు ఫైర్ బ్రాండ్ మెంటా నరసింహారావు మరియు మిత్రులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరు మండలంలోని వెంకటాపురం అనే చిన్న గ్రామం నుంచి ఇంత గొప్ప స్థాయికి ఎదిగిన శ్రీనాథ్ మన ప్రాంత ప్రజలకు ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పామూరు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన ఆకుపాటి రమణయ్య దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు లో టిడిపి యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేసిన ఆకుపాటి రమణయ్య దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కుమారుని పెళ్లి రోజు సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి కిషోర్ దంపతులు, ఆకుపాటి నోహిత్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ దొడ్డ నరహరి సతీమణి, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకుపాటి దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పెళ్లిరోజు సందర్భంగా కనిగిరి నియోజకవర్గం లోని పలువురు ఆకుపాటి కుటుంబ సన్నిహితులు, బంధువులు టిడిపి నాయకులు ఆకుపాటి వెంకటేష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## దర్శి వాసు కి శుభాకాంక్షలు తెలిపిన తడికిమళ్ళ



ప్రకాశం జిల్లా బ్యూరో –చంద్ర (శుభోదయం న్యూస్ ): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు అమ్మ ఏజెన్సీస్ అధినేత దర్శి వాసు నూతనంగా నిర్మించి ప్రారంభించిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వాసు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# 14 న మెగా జాబ్ మేళా

-ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం: (శుభోదయం న్యూస్) : యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా డిసెంబర్ 14 న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్ , గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఎనికేపాడు టీడీపీ కార్యాలయ ఆవరణలో జరిగే ఈ జాబ్ మేళా కు సర్వం సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ అరబిందో ఫార్మా, పేటిఎం, హెచ్సీ ఎల్, శ్రీరామ్ ఫైనాన్స్, మెడ్ ప్లస్, విజేత సూపర్ మార్కెట్, హెచ్ డీఎఫ్సీ, కొటక్, ఇండిగో, వరుణ్, రిలయన్స్ క్యాపిటల్, ఎయిర్ టెల్, వంటి 50 కు పైగా ప్రముఖ సంస్థలు ఎంపికలు నిర్వహిస్తాయన్నారు. ఏడో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్, ఎంబీఏ అర్హతలతో 18 నుండి 35 సంవత్సరాలు వున్నా ఎవరైనా ఈ మేళా లో పాల్గొనవచ్చునని చెప్పారు.నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్ చొరవతో గూగుల్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని గూగుల్ సంస్థలో ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని చెప్పారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా జాబ్ మేళాలు నిర్వహించి నియోజకవర్గ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. ఈ నెల 14 న జరిగే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ వైద్యశాలకు
## ఆటో క్లేవ్ ను వితరణ చేసిన మదర్ థెరెసా ఫౌండేషన్



పోరుమామిళ్ల: (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ వైద్యశాలను విజిట్ చేసిన ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ సీ బాషా జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి కి దంత వైద్యరాలు డాక్టర్ పి సబిత తమకు వైద్య చికిత్సకి అవసరమైనటువంటి ఆటో క్లెవ్ బాయిలర్ లేదని తెలియజేశారు అనుకూలంగా స్పందించిన రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తమ స్వచ్ఛంద సంస్థ మదర్ థెరిసా ఫౌండేషన్ నుండి ఆ పరికరాన్ని కొనుగోలు చేసి వితరణగా అందజేస్తామని మాట ఇచ్చారు ఆయన ఆదేశాల మేరకు ఈరోజు మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ చిత్తగిరి ప్రణీత్ రెడ్డి ఆటో క్లబ్ మిషన్ను కొనుగోలు చేసి పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిసా ఫౌండేషన్ ఫౌండర్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పరికరాన్ని సంస్థ కొనుగోలు చేసి ప్రభుత్వ వైద్యశాలకు అందజేయడం జరుగుతుందని దీనిని ఉపయోగించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న నాగేంద్ర డాక్టర్ రవి డాక్టర్ గౌరీ ప్రియ ఫిజియోథెరపిస్ట్ ఆనంద్ సంస్థ సభ్యులు కాజా సాగర్ మురళి భాష పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత
## కెసిపి జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ -వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్): కెసిపి యాజమాన్యం,రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, కృష్ణవేణి, ఎస్ కె.బి .ఆర్ ,మరియు పలనాడు జూనియర్ కాలేజీ విద్యార్థులచే స్థానిక ఎస్.కె.బి.ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో, ప్రిన్సిపాల్ లక్ష్మీ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ కేబీఆర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ఆవరణలో సుమారు 300కు పైగా మొక్కలు నాటడం జరిగింది. సందర్భంగా కెసిపి జనరల్ మేనేజర్ వి



వెంకట రమణ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత, ప్రతి వ్యక్తి ప్రత్యేక సందర్భాలలో మొక్కలను నాటి హరితవనాన్ని పెంపొందించాలని అభిలాషించారు. మొక్కలు నాటడం ద్వారా వాతావరణ కాలుష్య నివారించి ఆనందకరమైన జీవితాన్ని గడపాలని డాక్టర్ రామకోటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జి రామకృష్ణారావు,బాలయ్య వై. వెంకట్రామయ్య,శివభాస్కర్, పటాన్ నాగూర్ వలి, రోటరీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, రాధ, సత్యప్రసాద్, శివ మెడికల్ రామ్మూర్తి, కర్నాటి వాసు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు :



లింగసముద్రం మండలం రిపోర్ట్ కె సురేష్ (శుభోదయం న్యూస్ ):గురువారం లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీలో జరిగే రెవిన్యూ సదస్సులకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కూడా



పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు నిజమైన భూ హక్కుదారుల కోసమే మీ భూమి మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.మీ భూమి మీ హక్కు కార్యక్రమం పేరుతో డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారుగత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరట రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యంగా లింగసముద్రం మండలంలో వైసిపి నాయకులు పేదల భూములు ఆన్లైన్లో ఎక్కించుకోవడం లాంటి చాలా సమస్యల ద్వారా రైతులను ఎంతో ఇబ్బంది పెట్టారని విమర్శించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు అధికారులు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, లింగసముద్రం మండల గ్రామ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మానసిక దివ్యాంగులకు ఆర్థిక చేయూత
## దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిద్దాం

కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు.



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : మానసిక వైకల్యం, మరియు దివ్యాం గుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపివారిని అందరితో పాటు సమానంగా ప్రేమించాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. గురువారం స్థానిక అర్ సి ఎం చర్చ్ వద్ద ఉన్న నిర్మల్ హృదయ్ మానసిక వైకల్యం గల దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ప్రాధానోపాధ్యాయురాలు సిస్టర్ నిర్మల ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు ప్రత్యేక సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అధిదులుగా హాజరైన



కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు,పి వి ఏ మెర్సీ రాజు దంపతులు కేంద్రంలో విద్యానభ్యసిస్తున్న మసనాసిక దివ్యా గ పిల్లల వసతుల కల్పనకు, పోషణకు రూ 25000/- హెచ్ ఎం నిర్మాలకు అందించారు ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ దివ్యాం గుల యెడల ప్రేమ గలిగి ఉండాలన్నారు. వారిపై జాలి, దయ చూపేకన్న వారిలో ధైర్యాన్ని, మనోనిబ్బరాన్ని కలిగేలా చేయూత నివ్వాలన్నారు. పిల్లలకు పోషిస్తూ ,విద్యను అందిస్తూ జనజీవన స్రవంతిలో వారిని సమానంగా చేసేలా శిక్షణ నిస్తున్న నిర్మల్ హృదయ్ సిబ్బందిని ప్రశంసించారు.దయార్ధ్ర హృదయులు మానసిక వైకల్యంగాల పిల్లలకు చేయుతనందివ్వాలని ,సహాయ సహకారాలు అందిస్తే ఉన్నతమైన సేవలు వారికి అందిస్తామని పిల్లలకు విద్యానందిస్తున్న ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయిని సిస్టర్ మేరీ తెలియచేసారు. సిబ్బంది తెలియచేసారు మానసిక వైకల్యం కల వారిని జగర్తగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో సిస్టర్ సునీత, సిస్టర్ మేరీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మారెళ్ళలో నీటి సమస్యను
## పరిష్కరించిన మారెళ్ల సర్పంచ్.వై.సుగుణమ్మ....

సర్పంచ్ గౌరవ సలహాదారుడు వై.సుధాకర్ రెడ్డి...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని మారెల్ల గ్రామంలో గత రెండు వారాలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యను మారేళ్ళ గ్రామ సర్పంచ్ సుగుణమ్మ సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మారేళ్ల గ్రామ సర్పంచ్ సలహా దారులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న త్రాగునీటి బోరు గత రెండు వారాలుగా చెడిపోవడంతో బోరులోని పైపులను యంత్రం ద్వారా పెకిలించగా బోరులో ఉన్న పైపులు సిలుము పట్టి పైపులను రంధ్రాలు పడడంతో బోరు వేసి నప్పుడు బోరు పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు త్రాగునీటి కోరకు చాల ఇబ్బందులకు గురయ్యారని గ్రామ ప్రజల త్రాగునీటి కష్టాల నుంచి సమస్యను పరిష్కరించేందుకు బొరులోని పైపులను బయటికి తీయించి,మొత్తం కొత్త పైలులను వేయించడం జరిగిందని ఇక గ్రామ ప్రజలకు త్రాగు నీటి కష్టాలు ఉండవని, యధా విధిగా త్రాగు నీటి బోరు పనిచేస్తుందని మారెల్లా గ్రామ సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి తెలియజేశారు.

## ముక్కెళ్లలో నిరంతరంగా నిలువ ఉన్న మురుగు నీరు...
## ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో గత కొన్ని ఏండ్లుగా నిరంతరంగా నిలువ ఉంటున్న మురుగు నీరు చేరడంతో వాహన దారులకు పాద చారులకు అటువైపు వెళ్ళడానికి చాలా ఇక్కట్లు పడుతున్నారు.ఇలా నడిరొడ్డులో మురుగు నీరు ఉండడంతో మురుగు నీరుపై దోమలు చేరి గతంలో చుట్టూ ప్రక్కల ఉన్న ఇళ్లలోని మనుషులకు వాంతులు విరేచనాలు అయ్యి ఆసుపత్రి లో డాక్టర్ల దగ్గర వైద్యం చేయించుకున్న రోజులు కూడా ఉన్నాయని,ప్రభుత్వం వారు స్పందించి గ్రామంలో ఇప్పటికీ బీసీ కాలనిలో సిమెంట్ రోడ్లు లేక ఎక్కడ తగ్గ భూమి ఉంటే అక్కడకు మురుగు నీరు నిరంతరంగా పారుతూ కాలని మొత్తం మురుగునీరు వాసనతో ఉంటుందని ఇటు ప్రభుత్వం అటు ప్రజా ప్రతినిధులు స్పందించి బీసీ కాలనిలోనీ విధులకు సిమెంట్ రోడ్లు వేయించి సైడ్ కాలువలు నిర్మించి మురుగు నీటిని కాలువల ద్వారా ఊరు బయటికి చేరేలా చేయాలనిస్థానిక ప్రజలు తెలియజేశారు.

## కేంద్ర నౌకాయన శాఖ మంత్రిని
## సంప్రదించిన మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి శరబానంద సోనోవాల్ ను రాష్ట్ర మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య గురువారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి నౌకాయన రంగంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించినట్లు టిడిపి పార్టీ శ్రేణులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ నౌకయాన రంగంలో అభివృద్ధికి సంబంధించిన అంశాలలో ప్రధానంగా గేట్ వే పోర్ట్ మూలాపేట పోర్టులు కాకినాడలో నైపుణ్య శిక్షణ కేంద్రల అభివృద్ధి తదితర విషయాల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తద్వారా ఆయన సానుకూలంగా స్పందించినట్లు దామచర్ల సత్య పేర్కొనడం జరిగింది.

## శిథిల వంతెన నిర్మాణానికి రూ.5 కోట్లు నిధులు విడుదల



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : దశాబ్దాల కిందట కట్టిన వంతెనలు ఎక్కడికక్కడ పెచ్చులూడుతూ ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ క్రమంలో మండల పరిధిలోని పశర్లపాడు గ్రామ సమీపంలోని పిల్లి వాగు వంతెన శిథిలావస్థకు చేరుకుంది. లో లెవెల్ బ్రిడ్జి కావడంతో భారీ వర్షాల సమయంలో వంతెన పైనుంచి నీరు పారుతూ రాకపోకలకు పెద్ద ఇబ్బందిగా పరిణమించింది. ఆయా సమయాల్లో ఈ మార్గం ద్వారా ఎన్నోసార్లు గ్రామస్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతేకాకుండా కొంతమంది నీటిలో కొట్టుకుపోయి దుర్మరణం చెందిన ఘటనలు ఉన్నాయి. దశాబ్ద కాలంగా శిథిలమైన ఈ వంతెన ప్రజల పాలిట మృత్యుకుహరంగా మారటంతో నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి వంతెన నిర్మాణ ఆవశ్యకతను మంత్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. నిధుల విడుదలకు అభ్యర్థించారు. దీంతో రూ.5 కోట్లు నిధులు వెచ్చిస్తూ పిల్లివాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరగనుంది. సీఆర్ ఐఎఫ్ కింద నిధులు మంజూరు కావడంతో శిథిల వంతెన రూపురేఖలు మారి త్వరలో జనం ఇబ్బందులు తొలగనున్నాయి.

## ఘనంగా ముగిసిన స్పోర్ట్స్ మీట్ పోటీలు
## క్రీడాకారులందరూ విజేతలే: ఇన్చార్జి కమాండెంట్ నాగేశ్వరప్ప



సిద్ధవటం మండలం విలేఖరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): ఏపీ ఎస్పీ11పోలీస్ పటాలయంలో, ఈనెల,9 తేదీ నుండి నిర్వహించబడిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024,పోటీలను బెటాలియన్ పోలీసులు అధికారులు,సిబ్బంది ఘనంగా నిర్వహించారనిఇంచార్జ్ బెటాలియన్ కమాండెంట్ నాగేశ్వరప్ప తెలియజేశారు ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కార్యక్రమం ఇంత



విజయవంతం కావడానికి అందరి కృషి ఉందని ఈ క్రీడా పోటీలో అందరూ విజేతలే అని గెలుపు ఓటములు సహజమే క్రీడా పోటీలు అందరికీ పండగ లాంటిది అని దండగ అని ఎవరు అనుకోవద్దని క్రీడలకు తెలియజేశారు.గెలిచిన విజేతలకు కమాండెంట్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. మొదట మహిళలకు లెమన్ స్పూన్ గేమ్స్ విద్యార్థులకు చేర్స్ గేమ్ సిబ్బందికి తెగ్గాపార్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో డి కంపెనీ సిబ్బంది గెలుపొందారు అనంతరం బుధవారం రాత్రికి క్రీడా పోటీలను ముగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమాండెంట్ తో పాటు మరికొంతమంది సిబ్బంది మాట్లాడారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెడ్ కే వెంకట్ రెడ్డి,, పోలీస్ సిబ్బంది ఆ రైలు ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు

## రోడ్లు మరమ్మతులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట.!!
### (బుడా చైర్మన్ టెంటు లక్ష్మం నాయుడు)




విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన గారి సిఫారసు మేరకు స్థానిక కాంప్లెక్స్ నుంచి దాడితల్లి గుడి జంక్షన్ వరకు రూ.40 లక్షల నిధులతో రోడ్డు మరమ్మతు మరియు రూ.25 లక్షలతో డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు మాజీ శాసన సభ్యులు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు తెలిపారు.గురువారం ఆయన తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.ఇటీవల మున్సిపల్ మంత్రి నారాయణ నిర్వహించిన సమావేశంలో అభివృద్ధి కి సంబంధించిన పలు సూచనలు చేసారన్నారు.బుడా పరిధిలో గల మున్సిపాలిటీలకు సంబంధిత ఎమ్మెల్యేలను సంప్రదించి రూ. కోటి చొప్పున కేటాయించాలని మంత్రి చెప్పారన్నారు.బుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేసి భూములు సమీకరిస్తామన్నారు.ఈ భూములలో అన్నిరకాల సదుపాయాలు కల్పించి ప్లాట్లు ప్రజలకు విక్రయిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు రాంబార్కి శరత్ బాబు, మాజీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ సుంకరి సాయిరమేష్ పాల్గొన్నారు..

## గిరిజనులకు బ్యాంక్ సేవలు
### బడుగు బలహీన వర్గాలకు బ్యాంక్ సేవలు అందిస్తున్న యువ నేత మారినేని రామకృష్ణ



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : వరికుంటపాడు మండలం లోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో నివసిస్తున్న గిరిజన యానాదులకు బ్యాంక్ సేవలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ యువనేత మారినేని రామకృష్ణ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వివిధ పనులు చేసుకుంటూ కష్టపడుతున్నటువంటి వారు బ్యాంక్ సేవ లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా పని చేపించుకుంటున్నటువంటి కొంతమంది ప్రస్తుత ఆధునిక రోజుల్లో ఫోన్ పే గూగుల్ పే వంటి సాంకేతిక



పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితుల్లో వారికి అందాల్సిన వచ్చినటువంటి నగదు ను డిజిటల్ పేమెంట్ ద్వారా అందలేకపోవటంతో స్థానికంగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి అల్లూరి మాల్యాద్రి స్థానిక దేశం పార్టీ యువనేత మారినేని రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే యువ నేత మారినేని రామకృష్ణ మండలంలోని కెనరా బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకు తీసుకువెళ్లారు. వెంటనే స్థానిక మేనేజర్ స్పందిస్తూ గ్రామంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గ ప్రజలకు నూతన బ్యాంక్ అకౌంట్లో ,ఏటీఎం కార్డులు ఏర్పాటు చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్యాంక్ సేవలు వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తమకు వచ్చేటువంటి నగదు ఫోన్ పే గూగుల్ పే వంటి సాంకేతిక సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా బ్యాంకు లావాదేవీ లు వినియోగించడం ద్వారా ప్రభుత్వం ద్వారా రాయితీ రుణాలు, వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రతి ఒక్క ఖాతాదారుడు వినియోగించుకోవచ్చని తెలియజేశారు. అనంతరం యువ నేత మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రభుత్వం నుంచి అందేటువంటి సంక్షేమ కార్యక్రమాలు నగదు డిజిటల్ పేమెంట్ ద్వారా బ్యాంక్ ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. అందువలన ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండవలసిన అవసరం ఉంది. అందులో భాగంగానే స్థానిక ఎస్టీ సెల్ నాయకులు మాల్యాద్రి తమ దృష్టికి తేవడంతో వెంటనే స్థానిక మేనేజర్ చంద్రశేఖర్ సహాయ సహకారాలతో గిరిజన యానాదులకు నూతన బ్యాంక్ అకౌంట్లో మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా భవిష్యత్తులో వారికి బ్యాంక్ సేవలు మరింతగా దగ్గరికి చేస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క అవకాశాన్ని బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే నూతన బ్యాంక్ అకౌంట్లో పొందినటువంటి లబ్ధిదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లంపాటి కొండలరావు, మల్లంపాటి కొండపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు



కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు గురువారం ఒంగోలు రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ గార్లు విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా మహనీయుడు రాజశేఖర్ రెడ్డి సమయంలో స్వర్ణ యుగం నడిచిందని ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కాలంలో సంక్షేమ యుగం నచ్చిందని వారు అన్నారు రానున్న రోజుల్లో తిరిగి జగనన్న ముఖ్యమంత్రి చేసుకొని సంక్షేమ సుపరిపాలనను ప్రజలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం పామూరు నాయకులు అంబటి కొండారెడ్డి మాజీ సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జీసస్ పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఆరాధన




వేల్పుల చిన్న గురవయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ - (శుభోదయం న్యూస్) : జీసస్ పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ నగర్ మొదటి వీధిలో గల సిలువ సందేశం ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ ఆరాధన వేడుకలు గురువారం దేవునికి మహిమ కరంగా జరిగియున్నవని స్థానిక సంఘ సువార్తికులు పాస్టర్ మాగులూరి మార్కు( ప్రసాద్) విలేకరులకు తెలియపరిచారు. ఈ ప్రార్థన కూడికకు ముఖ్య ప్రసంగికులుగా వచ్చినటువంటి డి జయచంద్రరావు, పసాలా రాజా లు బైబిల్ గ్రంథం ఆధారంగా బోధ



చేశారు మొదటి ప్రసంగీకులు జయచంద్రరావు పరిశుద్ధ గ్రంథంలోని పాత నిబంధన గ్రంథము లో గల 48వ కీర్తన ఆధారంగా మూడు ముఖ్యమైన సంగతులను బోధించారు. మొదటిది గొప్ప రక్షణ, రెండవది ఆయన ప్రధాన యాజకుడని, మూడవది ఆయన గొప్ప గొర్రెల కాపరి అని అంతేకాకుండా ఏసుక్రీస్తు ప్రభువు ఈ లోకంలో జన్మించుట ద్వారా మనుషులకు రక్షణ వచ్చి ఉన్నదని బోధించారు. రెండో ప్రసంగీకులు పసాల రాజా మాట్లాడుతూ బైబిల్ గ్రంథంలోని ఏసుక్రీస్తు ప్రభువు పుట్టుకను గూర్చి క్రొత్త నిబంధనలో రాయబడిన లూకా సువార్త 2:11వ వచనం ఆధారంగా దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. అనే వచనాలను ఆధారం చేసుకుని రక్షణ ప్రణాళికను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమాన్ని జీసస్ పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు వేల్పుల దానియేలు పర్యవేక్షణలో మాచర్ల పట్టణ అధ్యక్షులు కుక్క ముడి దయానంద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించి ఉన్నారు. ప్రార్థన కూడిక అనంతరం సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి ఏసుక్రీస్తు ప్రభువారిని ఆరాధిస్తూ కీర్తనలు పాడారు అనంతరము దైవ సేవకులకు జీసస్ పల్నాడు పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దలు నూతన వస్త్రాలను బహుకరించారు. స్థానిక సంఘము ద్వారా వచ్చినటువంటి సంగస్తులకు పాస్టర్లకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ ప్రార్థన కూడికలో పాస్టర్లు నర్రా యోగి రాములు, ఆలేటి రాబర్ట్, వేల్పుల యేసుదాసు, కొమ్ము ప్రభాకర్, కొమ్ము ఎలీషా. అనేకమంది దైవజనులు విశ్వాసులు పాల్గొన్నారు.

## వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేయలేకపోతే
### రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా : జూలకంటి



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ -వేల్పుల చిన్న గురవయ్య,(శుభోదయం న్యూస్): రైతుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని అధికారంలో ఉన్నప్పుడు రైతుల్ని పట్టించుకోకుండా ఇప్పుడు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మా ప్రభుత్వం పైన బురద చల్లే ప్రయత్నం చేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూనగర్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని నమ్మబలికి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వైసిపి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎంలు పగలగొట్టిన చరిత్ర మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిది అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంటే చూడలేని వైసిపి నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. మీకు రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రండి చర్చిద్దాం అని వైసిపిని ఉద్దేశించి మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సవాల్ విసిరారు. అలాగే వరికె పూడిసెల ప్రాజెక్టుని పూర్తి చేసి తిరిగి మళ్లీ ప్రజలను ఓట్లు అడుగుతానని ప్రాజెక్టు పూర్తి చేయలేని పక్షంలో శాశ్వతంగా రాజకీయాలను తప్పుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమర దుర్గారావు,పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, కజ్జం సైదయ్య, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, వజ్రం నాయక్ , కొమెర శివ, మాచర్ల వాసు, మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ని సీఎం డిప్యూటీ సీఎం ప్రకటన చేయాలి



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) డిసెంబర్12 : బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని జనసేన పార్టీ దివ్యాంగులు జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఎ.న్డీ.ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలములో అనేక కార్పొరేషన్ చైర్మన్ ప్రకటన చేసి ఉన్నారు దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ఇంత వరకు కూడా ప్రకటన చేయలేదు ఎ.న్డీ.ఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారిని ఇద్దరు కూడా దివ్యాంగుల సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలంటే దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ మరియు దివ్యాంగుల డైరెక్టర్లనుత్వరలో ప్రకటన చేయవలసిందిగా రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు అన్నదమ్ములు అక్క చెల్లెలు పెద్దవారు అందరూ కూడా కోరడమైనది.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ విజయలక్ష్మి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (స్టాఫ్ రిపోర్టర్) కొమ్ము శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలో నిత్యం రద్దీగా ఉండి ప్రాంతమైన అంబేద్కర్ సెంటర్లో భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్వయంగా కళ్ళతో చూసిన ఇబ్బందులను చూసిన స్థానిక పట్టణ ఎస్సై శ్రీమతి విజయలక్ష్మి గారు స్పందించి గుంతలను పూడ్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత కొంతకాలంగా అంబేద్కర్ సెంటర్లోవాహనాల రాకపోకలతో ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆమె అంబేద్కర్ సెంటర్లో ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలను తన రెండు కళ్ళతో చూసి పరిష్కారం దిశగా ప్రయాణించాలని నిర్ణయించుకున్నారు. అట్టి మంచి కార్యక్రమాన్ని ఆలస్యం చేయకూడదని ఈరోజు ఇసుక సిమెంటు గ్రావెల్ తెప్పించి అట్టి గుంతలను పూజించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏర్పడ్డ పెద్ద గుంతలను సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు గానీ గ్రామపంచాయతీ అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో తన సొంత ఖర్చులతో ఎస్ఐ విజయలక్ష్మి మేడం ఈ మంచి కార్యక్రమాన్ని పూర్తి చేసినందుకు గాను. స్థానిక పుర ప్రముఖులతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆమెను అభినందించారు. ప్రతి మనిషిలోనూ మానవత్వం ఉందని అందుకు వారి వారి పరిధిలో ఉన్నంతవరకు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి మానవత్వం సాటుకోవాలని ఆమె సూచించారు.

## లింగసముద్రం ఎంపీడీఓ కార్యాలయంలో సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్




లింగసముద్రం మండలం రిపోర్ట్ సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసవరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సుస్థిరమైనటువంటి అభివృద్ధి లక్ష్యాలను సాధించటం కోసం ఈరోజు మండల పరిషత్ కార్యాలయం నందు రెండు రోజుల ట్రైనింగ్ కార్యక్రమంజరిగింది.మొదటి రోజున జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదరిక మరియు అసమానతలు తొలగించడానికి ప్రజలయొక్క ఆరోగ్యం ఉండాలని మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ కృష్ణమోహన్ సిహెచ్ఓ శ్రీనివాసరావు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధాదేవి ఏ ఈ పి ఆర్ ఎస్ శ్రీనివాసులు ఆర్డబ్ల్యూఎస్ రాజశేఖర్ మరియు మండల స్థాయి అధికారులు ట్రైనింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.



## కనిగిరిలో వైసీపీ జండా ఎగరేస్తా - కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రిపోర్టర్ జి.ప్రసా దరావు (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం స్థాయి వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం పవిత్ర కళ్యాణ మండపం నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఒంగోలు పార్టీ జిల్లా అధ్యక్షుడు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఒంగోలు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఒంగోలు జిల్లా పార్టీ





అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అబద్దాల ప్రభుత్వం నడుస్తుందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజలందరూ ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడతారని అన్నారు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అతి సౌమ్యుడు అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కాబట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి నారాయణ విజయానికి అందరూ కృషి చేయాలని అన్నారు ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆమోదంతో ఓడిపోయిన సంఘటనలు అనేకమని కానీ మిషన్ల ద్వారా ఓడిపోయిన దాఖలాలు ఒక ఆంధ్రప్రదేశ్లో నేడు కనపరుస్తున్న తీరును గుర్తు చేస్తుందని అన్నారు ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న తరుణంలో అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను నిషేధించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికల నిర్వహిస్తున్నాయని ఆయన అన్నారు ఏది ఏమైనా అప్పటికి 2029లో జగనన్న తిరిగి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు ఈరోజు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లే ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు ఎక్కడ వెళితే అక్కడ ప్రజలు మా పథకాల సంగతి ఏంటని నిలదీస్తారని ఆయన అన్నారు ఏది ఏమైనాప్పటికీ కనిగిరి నియోజకవర్గం లోని ఇన్చార్జి నారాయణ యాదవ్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్, జడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి మడతల కస్తూరి రెడ్డి మేకల శ్రీనివాసులు యాదవ్, చప్పిడి సుబ్బయ్య,లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, ఎంపీపీలు లక్ష్మీ, గాయం సావిత్రి మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,బొర్రా రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం సర్పంచులు కాసుల గురవయ్య స్వర్ణ ఏడుకొండలు రెడ్డి తాతపూడి సురేష్, సీనియర్ నాయకులు పెన్నా వెంకటేశ్వర్లు డాక్టర్ పెరుగు మురళి, రసూల్,మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, సిఎస్పురం ఎంపీపీ మూడు మంచు వెంకటేశ్వర్లు సిఎస్పురం మండల పార్టీ కన్వీనర్ భువనగిరి వెంకటయ్య నాయకులు మల్లికార్జునరెడ్డి గురవయ్య టోని ప్రకాష్, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం వైస్ ఎంపీపీలు తిరుపతిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి రాచపూడి మాణిక్యాలరావు కౌన్సిలర్ దేవరాజు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి సురసాని సర్పారెడ్డి టౌన్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి పామూరు మండలం బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి పామూరు ఉపసర్పంచ్ యాదాల సాయి హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి గురు ప్రసాద్ భవనం కృష్ణారెడ్డి ఎంపీటీసీ నారాయణస్వామి వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు నాగూర్ యాదవ్ వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి వెంకట్రావు కౌన్సిలర్లు దేవరాజ్ చింతగుంట్ల కిషోర్, శ్రీహరి రెడ్డి, సిద్ధారెడ్డి, గొబ్బెళ్ల శీను, కృష్ణారెడ్డి,వాణిజ్య విభాగం నాయకులు తడికమళ్ళ వెంకటేశ్వర్లు ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలలో మానసిక సంకల్ప సామర్థ్యాలను ప్రేరేపించాలి

### మానసిక వైజ్ఞానిక ప్రదర్శనలో మైండ్ పవర్ స్పెషలిస్ట్ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం




కామారెడ్డి, (శుభోదయం న్యూస్): పిల్లలలో మానసిక సంకల్ప సామర్థ్యాలను గుర్తించి వారిని సానుకూలంగా ప్రేరేపిస్తే వారిలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పదునెక్కుతాయని, చదువులో అభ్యసన వైకల్యాలు రాకుండా ఉండాలంటే వారి మనసుని మెప్పించే విధంగా వినోదంతో పాటు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ మైండ్ పవర్ స్పెషలిస్ట్ మరియు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు.గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబాగౌడ్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థులకు మనోవైజ్ఞానిక అవగాహన సదస్సు సీక్రెట్స్ ఆఫ్ మైండ్ పవర్ అంశంపై ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ కరీం మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఏర్పడుతున్న ఆటంకాలను అధిగమించాలంటే వారికి మనోనిర్మాలత అవసరమని, పిల్లలకు కేవలం చదువు చదువు అంటూ




మానసికంగా వేధించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలను అంతర్జాలం, స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని కోరుతూ చదువు పట్ల ఆశావహంగా ఆలోచించే విధంగా వినోదంతో కూడిన అంశాలతో చదువుపై శ్రద్ధను పెంచే మైండ్ అప్ డేట్ టెక్నిక్స్ ను ప్రయోగాత్మకంగా ప్రాక్టీస్ చేసి చూపించారు. పిల్లలకు శారీరక శ్రమను కలిగించే ఆటలను నేర్పించాలని, పిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెరగాలంటే వారికి వినోదం తో కూడిన అంశాలతో అంతర్గతంగా దాగివున్న తెలివితేటలను బహిర్గత పరుస్తేనే వారు సృజనాత్మకత శక్తితో చదువులో రాణిస్తారని డాక్టర్ కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మెమోరీ కాంటెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. బాలలు బాల్యం నుంచి వారి మనసులో ఉత్తమ ఆలోచనలను ప్రభావితం చేసే విషయాలను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని అందుకు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటు లో ఉన్న హెల్ప్ లైన్ లోగోను ఆవిష్కరించారు, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం ఈ హెల్ప్ లైన్ ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటుందని విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలకు 040-35717915, 9440488571 పై సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం పిల్లలలో వినోదం తోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు అంతర్జాతీయ మెజీషియన్ రామకృష్ణ తన వరల్డ్ రికార్డు చేసి మ్యాజిక్ అంశాలు పిల్లలతో పాటు పెద్దలను కూడా అత్యంత ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగించే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక లయోలా హై స్కూల్ నుండి ఎం డి అజ్గర్, శ్లోకా స్కూల్ నిర్వాహకులు శంకర్, చైతన్య విద్యానికేతన్ నుండి ఆనంద్ రావు, దిలీప్, రోజ్ వుడ్స్ ఛంపైన్స్ హై స్కూల్ నుండి సుహాసిని మరియు వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

### అయ్యప్ప కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల(శుభోదయం న్యూస్ ):అయ్యప్ప కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. మండల కేంద్రం గుమ్మడిదలలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు సీజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వాములు నాగేందర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి కిరణ్ కుమార్ శర్మ మంగయ్య గౌడ్ భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వాములు ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి అయ్యప్ప స్వాములు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### -తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానం




వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనీ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు గత వారం రోజులుగా జరుగుతున్న సీఎం కప్ ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతులు పొందిన వారికి మండల తహసిల్దార్ పి. శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ లు విద్యార్థి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యతో పాటు ఆటల వలన విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగునని విద్యార్థులు వివిధ ఆటల్లో రాణించి అదేవిధంగా చదువులో రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగేందర్, పిడి స్వామి రాజ్, ఐలయ్య, మల్లేశం, నాగరాణి, గంజి రాంప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి విద్యుత్ ప్రాజెక్టు సిఎస్ఆర్ నిధులను వెంటనే చెల్లించాలని డిమాండ్

### కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాష ఆధ్వర్యంలో




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్ ): ఎన్టిపిసి సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించతలపెట్టిన 3ఐ800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ విషయంలో ఎన్ టి పి సి సంస్థ మొండి వైఖరికి నిరసనగా,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం స్థానిక కృష్ణా నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా గారి ఆధ్వర్యంలో ఎన్టిపిసి, రామగుండం పట్టణాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశంలో అసిఫ్ పాషా గారు మాట్లాడుతూ ఎన్ టి పి సి సంస్థ నూతనంగా నిర్మించతలపెట్టిన 3ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్ర నిర్మాణ పనులు మొదలు పెట్టక ముందే చట్టభద్ధంగా రావలసిన సి ఎస్ ఆర్ నిధుల నుండి సుమారు 600ల కోట్ల రూపాయలు రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కొరకు 1000 కోట్లు చెల్లించాలని డిమాండ్ , ప్రభావిత గ్రామాల లో, డివిజన్ ల లో, రోడ్స్, డ్రైనేజీ, శానిటేషన్, నీటి సమస్య లపనులను పూర్తి చేసి ఆ ప్రాంతాలను ఎన్టిపిసి వారు దత్తత తీసుకోవాలని, నిర్మాణంలో మరియు ప్రాజెక్ట్ పూర్తఐనా తర్వాత స్థానిక నిరుద్యోగ యువత మొదటి ప్రాధాన్యత ఇవ్వలని, ప్రతి ఉద్యోగం విషయం లో పరదర్శకత మరియు అధికారిక ప్రకటన ఆ యొక్క కాంట్రాక్టు కంపెనీ, ఎన్టిపిసి కంపెనీ ఆధ్వర్యంలో అధకరిక ప్రకటనలు విడుదల చెయ్యాలి ,ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికులకు, పాస్ విషయం లో 3నెలలు పొడ గించాలని, మరియుకార్మికులకు హెల్త్ అలవెన్స్ పెంచాలని, కార్మికులకు రిటైర్డ్ మెంట్ వయసు పెంచాలని, మరియు కార్మికులకు ఎంప్లాయిస్ తో సమానంగా కార్మిక కుటుంబాలకు,ఉచిత విద్య మరియు వైద్య సదుపాయాలు కల్పించాలి,సోలార్ ప్లాంట్ స్థలాన్ని తెలంగాణ గవర్నమెంట్ కి అప్పగించాలని,నిర్మాణ పనులలో భాగంగా ఎలక పల్లి గ్రామ ప్రజలు ఎన్ టి పి సి కి అనుసంధాన ఉన్న రహదారి విషయం లో ప్రజల రాకపోక విషయం లో, ఇబ్బంది చెయ్యకూడదు, గ్రామాల లో డివిజన్ల లో, ఆర్వోవాటర్ ప్లాంట్ ల ను నిర్మించాలి మరియు నిర్మించి, వృధాగా ఉన్న ఆర్వో ప్లాంట్ లను మైంటెనెన్సు చెయ్యాలి మరియుస్థానిక ప్రభావిత ప్రాంతాలలో మహిళలకు మహిళా ఆర్ధిక సాధికారిత దిశగా చర్యలు చెపట్టాలని మరియు ఎన్ టి పి సి కంపెనీ ఈ ప్రాంత విషయంలో ఎలాంటి చర్యలు చేబదుతుందో ప్రజాభిప్రాయ సేకరణకు ముందే అధికారిక ప్రకటన చెయ్యాలి, ఎన్ టి పి సి యాజమాన్యన్ని అసిఫ్ పాషా డిమాండ్ చేసారు లేని పక్షంలో ప్రజా మద్దతు పోరాటాలు తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి మల్లేష్, రామగుండం టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఈదునూరి హరి ప్రసాద్, నాయకులు బెంద్రం రాజిరెడ్డి,వెంకట్ రెడ్డి, ఎన్టిపిసి టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంపద్మ, యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ ముచ్చకుర్తి రమేష్, సీనియర్ నాయకులు ఇనుకొండ నరసింహరెడ్డి, మరియు డివిజన్ ప్రెసిడెంట్ లు, ఈదునూరి రవి సిరిశెట్టి భరత్ గౌడ్,ఈదునూరిమల్లేష్,సదానందం, లింగ మూర్తి,వాసు,మామిడాల రాజేశం, తిరుపతి యాదవ్,ఓదెల మొగిలి, కొలుగురి యాదగిరి, సరిత, సాయి ప్రసన్న,నాయకులు సురేష్,జూలఅవినాష్,రణధీర్, రాము గార్లతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో

### శ్రీ దత్త సాయి జయంతి ఉత్సవ ఆహ్వాన కరపత్రం ఆవిష్కరణ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్ ): రామగుండం రైల్వేస్టేషన్ ఏరియా శ్రీషిర్డి సాయిబాబా మందిరంలొ ఈ నెల తేది 15 ఆదివారం జరుగనున్న శ్రీదత్తసాయి జయంతి ఉత్సవ ఆహ్వాన కరపత్రం అవిష్కరణ కార్యక్రమం జరిగింది. సాయిమందిర ఛైర్మన్, 20వ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలొ ఈ భక్తులతొ కరపత్రం అవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మందిర ఛైర్మన్, కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " శ్రీ షిరిడి సాయిబాబా జగద్గురు శ్రీదత్తాత్రేయ స్వామిఅవతారమని భావిస్తు, ప్రతి ఏట షిరిడిలొ జరిగే విధంగా శ్రీదత్త జయంతినిశ్రీదత్తసాయిబాబా జయంతిగా రామగుండం రైల్వేస్టేషన్ ఏరియా శ్రీసాయి మందిరంలొ



నిర్వహిస్తున్నామని, 108 మంది దంపతులచే "మహాక్షీరాభిషేకం", "పూలాభిషేకం" పుణ్య విశేష కార్యక్రమాలు మరియు "అన్నదానం" కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ విశేష పూజ కార్యక్రమాలు గౌరవ పండితపూజారి శ్రీ రాంపెల్లి మురళీధర శర్మ గారి ఆధ్వర్యంలొనిర్వహించనున్నామని, సకల భక్త మహాశయులందరు ఈ శ్రీదత్తసాయి జయంతొత్సవ కార్యక్రమాలలొ పాల్గొని విజయవంతం చేయాలని, శ్రీదత్తసాయి ఆశీస్సులు పొందాలనిఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలొ పూజారి రాంపెల్లి శ్రీనివాస్ శర్మ, సాయి మాలాధారణ భక్తులు కె.తిరుపతి, ఎస్. శ్రీకాంత్, మరియు పూదరి శ్రీనివాస్, ఆడెపు అర్జున్, తూండ్ల శ్రీనివాస్, బి.రజిని, ఎ.శోభ, టి.స్వప్న తదితర భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్ జి వన్ ఏరియాలో ఘనంగా నిర్వహించిన రక్షణ పక్షోత్సవాలు

### ముఖ్యఅతిథిగా ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్ ): సింగరేణి సంస్థ ఆర్ జి 1 ఏరియా జీడికే 11 ఇంక్లైన్ లో 55వ రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు అధికారులు...గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి.. ముఖ్య అతిథులుగా .. జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్. జిఎం హెచ్ ఆర్ డి . హబీబ్ హుస్సెన్. ఆర్జీ.1 జీఎం లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై.. మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9వ తేదీ నుండి రక్షణ పక్షోత్సవాలను నిర్వహిస్తూ వస్తుందని సంస్థలో ప్రతి కార్మికుడు రక్షణతో కూడిన నియమాలను విధి విధానాలను పాటిస్తూ... ఉత్పత్తికై పాటుపడితేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. పనిలో చేసే చిన్న పొరపాటు వల్ల పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం లేకపోలేదని అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ నిర్దేశిత ఉత్పత్తికై నిరంతరం పాటుపడాలని సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం గని ఏజెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా అధికారులందరికీ ఫస్ట్ ఎయిడ్ కిట్లను బహుమతిగా ప్రధానం చేశారు. అనంతరం గని కార్మికులకు



నిర్వహించిన వివిధ పోటీలలో అత్యుత్తమంగా రాణించిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా ప్రథమ చికిత్స పై కార్మికులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది.ఇంకా ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్ మేనేజర్ మల్లేష్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గుర్తింపు సంఘం నాయకులుఏఐటీయూసీ ఆర్ జి వన్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం ఫిట్ సెక్రెటరీ నాయిని శంకర్ తనకి బృందం సభ్యులతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొట్టేల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్ ):- గాంధారి మండలంలోని నేరేల్ గ్రామానికి చెందిన గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ నాయకుడు సద్దాంహుస్సెన్ మేనల్లుడి నామకరణోత్సవం ( తోట్టేల) కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని చిన్నారున్ని ఆశీర్వదించారు. ఈ కార్యమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, బిక్కనూరు ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, జక్కుల సంతోష్ కుమార్, కళ్యాణి గ్రామం సాయిలు తదితరులున్నారు.

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)

### పార్వతీపురం లో గల భాస్కర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

### స్కూల్ బయట నిరసన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు.




పార్వతీపురం మన్యం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ మాట్లాడుతూ పార్వతీపురం మండలం బాలగుడబ సమీపంలో బస్సు బోల్తాప్ పడింది అన్నారు.ఈ యాక్సిడెంట్లో క్లీనర్ అక్కడక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు.కొంతమంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటకు వచ్చారన్నారు.విద్యార్థులు నెమ్మదిగా వెళ్ళమని చెప్పిన డ్రైవర్ మద్యం మత్తులో పట్టించుకోలేదన్నారు.కావున చెడు అలవాట్లు ఉన్న డ్రైవర్లను ఎలా నియమిస్తారు అన్నారు.కావున పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే విద్యాసంస్థల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అనేక విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడుపుతున్నారన్నారువాటిపై నిగా ఉంచి చర్యలుచట్టపరమైన తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమరాజు మరియు సహాయ ,కార్యదర్శులు హరికృష్ణ,దుర్గ ప్రసాద్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- అన్నసాగర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంద గంగారెడ్డి గారి భార్య మంద పోచమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.నిన్నటిరోజున రాత్రి గంగారెడ్డి స్వగ్రామం అయినా అన్నసాగర్ గ్రామానికి పోచమ్మ పార్థివదేహాన్ని తీసుకువచ్చారు.విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా గురువారం అన్నసాగర్ గ్రామానికి వెళ్ళి గంగారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరితో పాటు మాజీ ఎంపీటీసీ గురుప్రతాప్, సీనియర్ నాయకుడు సంజీవ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల సేకరణ





వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం, ముద్దపురం గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు,ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల సేకరణలో ఎంపీడీవో డి జితేందర్ రెడ్డి,ఎంపీఓ కేదారేశ్వర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల బిల్లు పెట్టాలి

### -సంగిశెట్టి క్రిస్టఫర్జేఏసీ రాష్ట్ర కార్యదర్శి



వలిగొండ మండల రిపోర్టర్ వెంకటరెడ్డి (శుభోదయం న్యూస్ ):ఈ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేసి అసెంబ్లీలో బిల్లు పెట్టాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ఉద్యమకారుల బంధుగా మారాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని అలాగే ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు.

## గుంతల మయమైన రోడ్డుకు ఎమ్మెల్యే నిధులతో మరమ్మత్తులు



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామం నుండి పొద్దుటూరుకి వెళ్లే రోడ్డు అదేవిధంగా లింగరాజుపెల్లి చెరువు వద్దకు వెళ్లే మట్టి రోడ్డు గుంతల మాయమై ఉండడంవల్ల ఆ మార్గం గుండా వెళ్లే రైతులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగే నరసింహ గ్రామ ప్రజలు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అడగగా వెంటనే ఎమ్మెల్యే నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతు పనులను గురువారం రోజు గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగే నరసింహ మరమ్మతు పనులనుప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడగగానే మన గ్రామానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 4 లక్షల నిధులు మంజూరు చేయడం వల్ల రోడ్డు బాగు చేయడం జరుగుతుందని వారు అన్నారు.ఈ రోడ్డు బాగు చేయడానికి సహకరించిన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడిగె మైసయ్య గంధమల్ల గోపాల్, గంధ మల్ల నరసింహ, నీళ్ల పాండు, గంగాదారి యాదయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, నీళ్ల శీను, బొడిగె వెంకటేశం, పెద్దగోని రాజు, పాముకుంట్ల భాస్కర్, బొడ్డుపల్లి మహేష్, గంగాధరి నరసింహ, బొడిగె రాములు, కదిలేని రాజయ్య, బొడిగె అంజయ్య, గంగాదారి కిష్టయ్య, బొడిగె సాంబయ్య, గంగాదారి సత్యనారాయణ, మునుకుంట్ల మల్లేశం, పెద్దగోని నరసింహ, సౌట కిరణ్, బండిగారి విశాల్, లోడే మహేష్ ,ఎర్ర మహేష్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కుడి కాలువ గేట్ మరమ్మత్తులు నిమిత్తం ప్రత్యేక నిపుణుల బృందం రాక



లింగసముద్రం మండలం రిపోర్ట్ కె సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు వరుసగా మూడవరోజు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సబ్



కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తో కలిసి వెళ్లారు.కుడి కాలువ గేటు మరమ్మత్తు కోసం జరుగుతున్న పనులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గారికి నిపుణుల బృందం జరుగుతున్న పనితీరును ఎమ్మెల్యే కి వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో గేటు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని నిపుణుల బృందానికి ఎమ్మెల్యే కోరారు.

## రైల్వేగేట్లస్థానంలో ఆర్ఓబి, ఆర్ యుబిలుఏర్పాటుచేస్తాం

- ప్రతిప్రాంతాన్నిఅనుసంధానం చేయడమేలక్ష్యం -

- కావలిశాసనసభ్యులు దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి



కావలి: (శుభోదయం న్యూస్ ):కావలినియోజకవర్గంలోని దగదర్తి మండలంనుండి కావలిరూరల్ మండలంవరకు విస్తరించిఉన్న రైల్వేలైన్ పై రైల్వేగేట్లస్థానంలో రైలుఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి), రైల్ అండర్ బ్రిడ్జి (ఆర్ యుబి) లను ఏర్పాటుచేస్తామని కావలి శాసనసభ్యులు దగుమాటివెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. గురువారం కావలిపట్టణంలోనిచౌదరిపాలెం రైల్వేగేట్, పమిడిస్కూల్ సమీపంలోనిరైల్వేగేట్, కచ్చేరిమిట్ట ఫైర్స స్టేషన్ రోడ్డుమీదుగా నూతనంగాఏర్పాటుచేయబోయే రైల్ ఓవర్ బ్రిడ్జి, పెద్దపవని రోడ్డులోని రైల్వేగేట్, బోగోలు మండలంలోని బోగోలురైల్వేగేట్, కుమ్మరవీధి రైల్వేగేట్లనుదక్షిణ మధ్యరైల్వేసీనియర్ డివిజనల్ ఇంజనీర్ కేడిఎస్ కృష్ణ, రైల్వే సిబ్బందితోకలిసి జోరువర్షంలో ఎమ్మెల్యేపరిశీలించారు. స్థానిక ప్రజలు వారిసమస్యలనురైల్వే అధికారులదృష్టికితీసుకెళ్లారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ఏళ్లతరబడి నిర్మాణానికినోచుకోక ప్రజలుతీవ్ర అవస్థలుపడుతున్న కావలి పట్టణంలోని పెద్దపవనిరోడ్డులో రైల్వేఅండర్ పాస్ నిర్మాణానికి త్వరితగతినచర్యలు చేపట్టబోతున్నట్లుతెలిపారు. అలాగేకచ్చేరిమిట్టఫైర్ స్టేషన్ రోడ్డులో రైల్ ఓవర్ బ్రిడ్జి నెలకొల్పడానికి, చౌదరిపాలెంవద్ద అండర్ పాస్, పమిడిస్కూల్ వద్ద అండర్ పాస్, కుమ్మరవీధివద్ద అండర్ పాస్, బోగోలువద్దఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయడానికి, అధికారులుపరిశీలనకురావడం జరిగిందనితెలిపారు. ప్రమాదాలను, ట్రాఫిక్ ఇబ్బందులనుతొలగిస్తూ పట్టణంలోని ప్రతిప్రాంతాన్ని అనుసంధానంచేయడానికి రైల్వే గేట్లవద్ద ఆర్ఓబి, ఆర్ యూబి లనుఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ప్రతిప్రాంతాన్నిమరొక ప్రాంతంతోఅనుసంధానం చేయడం, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలునివారించడమే లక్ష్యమనిఅన్నారు. కావలిపెద్ద పవనిఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.62 కోట్లుఅవసరమని, అదేఅండర్ పాస్ నిర్మాణం అతితక్కువ ఖర్చుతోపూర్తవుతుందని, ప్రజల ఇబ్బందులుతొలుగుతాయని తెలిపారు. అవసరమైనఅన్ని మౌలికవసతులుకల్పించిత్వరలో అన్నిఅనుమతులువచ్చేలా కృషి చేస్తామనితెలిపారు. ఈరోజు పరిశీలనజరిపినఅధికారులు త్వరలోడిపిఆర్ తయారుచేసి అనుమతులకుపంపిస్తామని చెప్పడంసంతోషకరమన్నారు. కొద్దిరోజులక్రితమే రైల్వేడిఆర్ఎం ని కలిసి మనప్రాంతసమస్యలు వివరించాననితెలిపారు. దక్షిణ మధ్యరైల్వేఅధికారులపనితీరు చాలావేగవంతంగాఉందన్నారు. ఎంపీ వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి సహకారంతోనియోజకవర్గంలో అన్నిరైల్వేగేట్లువద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలునిర్మాణం చేస్తామనితెలిపారు. పై కార్యక్రమంలో కావలిమున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, కావలి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, బోగోలుతహసీల్దార్ మలిశెట్టి సురేష్, టీడీపీనాయకులు గుత్తికొండ కిషోర్, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాలెపాటినాగేశ్వరరావు,చిలకపాటివెంకటేశ్వర్లు,కండ్లగుంట మధుబాబునాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, తిరివీధి ప్రసాద్, రోడ్లుభవనాల శాఖఅధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేననాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 13వ తేదీన నెల్లూరులో జరిగే రైతుల ర్యాలీకి భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి!..

కావలి మాజీ శాసనసభ్యులు రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి!..



) కావలి:(శుభోదయం న్యూస్ ): నెల్లూరులో 13వ తేదీన జరిగే రైతుల ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం కావలి వైయస్సార్సీపి కార్యాలయములో మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తేదీ 13 తేదీన నెల్లూరులోని విఆర్సి సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వద్దకు రైతులతో భారీ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం లోని రైతులందరూ తరలివచ్చి రైతుల ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా రైతు సోదరులే కాకుండా కావలి నియోజక వర్గంలోని కార్యకర్తలు మరియు వైఎస్ఆర్సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు.

## గతప్రభుత్వం తప్పి దాలుసరిచేసేందుకే రెవెన్యూ సదస్సులు- అళహరి



విశాలాంధ్ర బిట్రగుంట(శుభోదయం న్యూస్ ): విశాలాంధ్ర బిట్రగుంట: గతవైసిపిప్రభుత్వంఅధికారంలోఉన్న ఐదు సంవత్సరాలు అక్రమభూఆక్రమణలు, పేదలభూములుదౌర్జన్యంగా లాక్కోవడం, సరిహద్దురాళ్లుమార్చడం వంటిదుశ్చర్యలకు పాల్పడిందని, జరిగినతప్పిదాలుసరిచేసి పేదవాడిభూమిపైశాశ్వత హక్కుకల్పించాలనేలక్ష్యంతో కూటమిప్రభుత్వంఅధికారంలోనికివచ్చినతరువాత, మీభూమిమీ హక్కునినాదంతో ప్రతిగ్రామపంచాయతీలో రెవెన్యూసదస్సులు నిర్వహిస్తుందని, ఈసదవకాశాన్ని భూమిఉన్న ప్రతిపేదవాడు సద్వినియోగపరుచుకోవాలని, కావలినియోజకవర్గంజనసేనఇన్చార్జి అళహరిసుధాకర్ బుధవారంపిలుపునిచ్చాడు. తీర ప్రాంత మత్స్యకార గ్రామమైన జువ్వలదిన్నెలో జరుగుతున్న రెవెన్యూసదస్సులోతాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబుతోకలిసి అర్జీలుస్వీకరించాడు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆదేశాలమేరకు కావలిశాసనసభ్యుడుదగుమాటి వెంకటకృష్ణారెడ్డిపర్యవేక్షణలో నియోజకవర్గంలోజరుగుతున్న రెవెన్యూసదస్సులలోలబ్ధిదారులు వారిభూసమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పై కార్యక్రమంలోరెవెన్యూఇన్స్పెక్టర్ వాజిద్, వీఆర్వోలు బాల నరసింహం, హరిబాబు, యోహాను, జనసేన,టిడిపి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవరం వెంకటేశుపాలెంలో"శవపంచనామ"



బిట్రగుంట(శుభోదయం న్యూస్ ):: ప్రకాశంజిల్లా,కొత్తపట్టణంమండలంవర్జిరెడ్డిపాలెంలోఈనెల 8వతేదీననమోదైన అనుమానాస్పదమృతికేసు విచారణలోభాగంగా, బుధవారం బోగోలుమండలంసిద్దవరం వెంకటేశుపాలెంలోపూడ్చిపెట్టినమృతదేహాన్నివెలికితీసి శవపంచనామానిర్వహించినట్లు కొత్తపట్టణం సబ్ఇన్స్పెక్టర్ వేముల సుధాకర్ తెలిపాడు. పోలీసులకథనంమేరకు బోగోలుమండలానికి చెందినరామలింగంపిచ్చిరెడ్డి( 34) ప్రకాశంజిల్లావర్జిరెడ్డిపాలెంలోని అత్తగారిఇంటివద్ద ఈనెలమూడవతేదీ పురుగులమందుతాగిమృతి చెందాడు. కుటుంబసభ్యులుమృతదేహాన్నినాలుగవతేదీ బోగోలుమండలంసిద్ధనపాలేనికితెచ్చిపూడ్చిపెట్టారు. అనంతరం పిచ్చిరెడ్డిమృతిపైఅనుమానాలు ఉన్నాయని మృతునితల్లి రామలింగంసుశీలమ్మఇచ్చిన ఫిర్యాదుమేరకు అనుమానాస్పద మృతిగాకేసునమోదుచేసి, మృతదేహాన్నివెలికితీసి, కొత్త పట్టణంతాసిల్దార్ మధుసూదన్, వైద్యాధికారిసురేష్, స్థానికగ్రామ రెవెన్యూఅధికారిదత్తమ్మ సమక్షంలో శవపంచనామా నిర్వహించిపోస్టుమార్టంకు తరలించామన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి ప్రథమ పీఠం




కొండాపురం, రిపోర్టర్ - అశోక్ (శుభోదయం న్యూస్): పంచాయతీల అభివృద్ధికి ప్రథమ పీఠం వేయాలని ఎంపీడీవో ఎస్ ఆదినారాయణ పేర్కొన్నారు. కొండాపురం మండలంలో ఆదర్శ పాఠశాలల్లోగురువారం పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు దేశంలో పురోగతి సాధించేందుకు పంచాయతీలు కీలకమని తెలిపారు. ఇందులో భాగంగా 9 రంగాలను అభివృద్ధి చేయాలని తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఏఏ అంశాలను అభివృద్ధి చేయాలో పంచాయతీ సర్పంచులకు కార్యదర్శిలకు ట్రైనింగ్ పొందిన అధికారులు శిక్షణలు ఇచ్చారు. కార్యక్రమంలో డిఎల్పిఓ కృష్ణమోహన్ ఈవోపీఆర్డి నారాయణ ఏవో శేషసాయి ఎంఈఓ రవికుమార్ ఏపీఎం కాంతారావు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ..ఆలయ వార్షికోత్సవం



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి,శ(శుభోదయం న్యూస్ ):మెదక్ జిల్లా పాపన్నపేట అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో గురువారం అధ్యాత్మిక వాతావరణం నెలకొంది.జెండా కృష్ణ గురుస్వామి,అర్చకులు దింగంబర శర్మ,నవీన్ శర్మ ఆధ్వర్యంలో గణపతి హెూమం, పుణ్యవచనం ప్రత్యేక పూజలు చేశారు.వినేష్ గౌడ్,వర్ధన్



గౌడ్ స్వాములు అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు.ఆలయ నాలుగవ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.మల్లంపేటకి చెందిన కీ.శే.కొమ్మ రమేష్ సోదరుడు కొత్త విశాంత్ అన్నదాత గా సహకరించారు.టెంట్ హౌస్ దాతగా కందిపల్లి అశోక్ కన్నె స్వామి సహకరించారు.ఈసందర్భంగా సన్నిధానం స్వాములు సంగమేశ్వర్ గురు స్వామి,సుంకరి కృష్ణస్వామి,రాజు స్వామి,రాజాగౌడ్, రాంచందర్,గణేష్,శ్రీరాం దుర్గయ్య స్వాములు,పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ ను కలిసిన దేవలూటి శంకర్...



మార్కాపురం, (శుభోదయం న్యూస్): ఈ రోజు ఏపీ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ చైర్మన్ : మాదాసు రంగనాయకులును మార్కాపురంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ శాఖల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ రాష్ట్ర స్థాయి కమిటీ, జిల్లా స్థాయి కమిటీ ల విషయాలు గురించి సమగ్ర&గా చర్చించడం జరిగింది.త్వరలో జరగనున్నా రాష్ట్ర స్థాయి సమావేశం గురించి మాట్లాడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లబోతుల శ్రీనివాసులు, దేవెండ్ల బాలయ్య, దేవలూటి శంకర్, సుబ్బారావు, తదితరులు పాల్గొని చర్చించారు.

## జీవితాన సాగిపో



మార్చలిసింది
పుస్తకాన్ని
వ్యక్తిని కాదు
నీ ఆలోచనా విధానం
మారాలిజి
సకారాత్మక
ఆలోచనలతో
ముందుకు సాగాలి
ఓపిక సహనం
సమన్వయం
నీ సాధనాలైతే
మానసిక ప్రశాంతత
నీ ఆస్తి అవుతుంది
స్వచ్ఛంద సేవలో
సాగిపోజి
సమాజానికి స్ఫూర్తి
దాతగా నిలిచిపో
మనో నిర్మలత్వం
నీకు మణిహారం
అవుతె
నీ జీవితం వెలుగుల
మయమై
ప్రతి రోజు సంతోష

ఆత్మ విమర్శయే
వృద్ధికి ధారి
విశ్లేషణ స్వమిర్శ
సమృద్ధికి సంకేతం
ఆలోచనలే జీవితానికి
దశ దిశ
ఆలోచనబట్టే జ్ఞానం
జ్ఞానాన్ని బట్టే విజ్ఞానం

వినూత్న ఆవిష్కరణలు
అభివృద్ధికి రహదారులు
వ్యక్తిత్వంతోనే వ్యక్తికి గుర్తింపు
నీకు అర్ధం కాలేదంటే

సంబరాలతో
జీవితం సార్ధకమౌతుంది
పర నింద మానుకో
ప్రగతి వైపు సాగిపో
విమర్శ మానుకో
ఆత్మవిమర్శతో
అభివృద్ధి పథంలో సాగిపో

నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ రైటర్ రచయిత
అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771

# క్రీడలలో గెలుపోటములు సహజం



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి,(శుభోదయం న్యూస్ ):గెలుపోటములు సహజమని, ఓడినవారు కష్టపడి మళ్ళీ గెలవడానికి కృషి చేయాలని పాపన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ సూచించారు.మండల కేంద్రమైన పాపన్నపేటలో మూడు రోజులపాటు కొనసాగిన సీఎం కప్ క్రీడల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.సీఎం కప్ మండల స్థాయి పోటీలలో మూడు రోజులపాటు కబడ్డీ వాలీబాల్,కోకో పోటీలకు సంబంధించి మొత్తం 70 టీములు పాల్గొన్నాయి.చివరి రోజు జరిగిన కోకో పోటీలలో మహిళా విభాగంలో మిన్పూర్ పంచాయతీ మొదటి స్థానం దక్కించుకోగా రెండవ స్థానం కుర్తివాడ, కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో కుర్తి వాడ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా,రెండో స్థానాన్ని కొత్తపల్లి దక్కించుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో పీడీలు నరేష్ కుమార్,రమేష్, మహిపాల్,రాజేందర్,ప్రభాకర్, రూపేందర్,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కుడి కాలువలో పడి యువకుడు ఆత్మహత్య.



వేల్పుల చిన్న గురవయ్య, మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ -((శుభోదయం న్యూస్ ): మాచర్ల పట్టణంలోని నర్సింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం జి.ఎన్ఎమ్ చదువుతున్న గంగపట్ల వినయ్ అనే విద్యార్థి పట్టణ పరిధిలోని సాగర్ కుడి కాలువలో దూకి ఈనెల 9 తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. వినయ్ మృతదేహం గురువారం బుగ్గ వాగు డ్యామ్ లో పైకి తేలడంతో మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.9వ తేదీన చెప్పులు, సెల్ ఫోన్ కాలువ ఒడ్డున ఉండడంతో అదే సమయంలో కుటుంబ సభ్యులు ఫోన్ చేయడంతో ఆ పరిసర ప్రాంతంలో ఉన్న ఒక వ్యక్తి ఫోన్ లిఫ్ట్ చేసి విషయం చెప్పాడు.దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. గురువారం మృతదేహం దొరకడంతో ఆత్మహత్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# రెవిన్యూ గ్రామ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట




నల్లచెరువు(శుభోదయం న్యూస్ ):గ్రామాలలో ప్రజా సమస్యలు త్వరితగతన పరిష్కరించాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం మండల పరిధిలోని పి.కొత్తపల్లి పంచాయతీలో తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మండల వ్యాప్తంగా ఎక్కడ కూడా ప్రజలకు భూ సమస్యలు తలెత్తకుండా అధికారులు పనిచేయాలన్నారు. గ్రామసభలలో, స్పందన కార్యక్రమాలలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రెవిన్యూ అధికారులు మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడా కూడా రోడ్లు,విద్యుత్ దీపాలు వంటి సమస్యలు ఉండకూడదని సూచించారు.అనంతరం గ్రామ సభలో ప్రజలు,రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కదిరి డివిజన్ ఆర్డిఓ ఎస్ఎస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రభుత్వ భూములు గాని, స్థలము గాని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.రెవెన్యూ సదస్సులో ఎటువంటి సమస్యలైనా కూడా నిర్ణీత గడువు తేదీలోగా పరిష్కరించబడుతుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రజల ద్వారా వచ్చిన అర్జీలపై త్వరితగతిన విచారణ చేపట్టి,ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పరిష్కరించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు,కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పాఠశాల భవనం



నల్లచెరువు(శుభోదయం న్యూస్ ):మండల పరిధిలోని రాగన్నగారిపల్లి ఎంపీయుపి పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది.దీంతో పాఠశాలలోని విద్యార్థులు భయంతో విద్యార్థులు బిక్కుబిక్కుమని విద్యనభ్యసించుచున్నారు.ఈ పాఠశాలలో 20 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాలకు సంబంధించి రెండు గదులు ఉన్నాయి.అయితే ఒకటి శిలావస్థకు చేరి పెచ్చులూడి కమ్మీలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా వర్షం పడితే గది మొత్తం తడిచిపోవడంతో విద్యార్థులు అందరిని ఒకే గదిలో ఉంచి బోధన చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోందనీ విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు సరైన వసతులైన మరుగుదొడ్లు కూడా లేవనీ వాపోతున్నారు.అంతేకాకుండా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వంట వండడానికి వంటగది కూడా లేదని తెలుపుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు రెవిన్యూ సదస్సులో కదిరి డివిజన్ ఆర్డీవో,మండల తహశీల్దార్ లకు అర్జి సమర్పించామని తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని బాగుచేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అతి నిద్ర.. అనర్థమే! నిద్రలేమి మాత్రమే కాదు..

అతినిద్ర కూడా అనర్థమేనని పలు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.




పరిమితికి మించి పడుకున్నా.. లేనిపోని రోగాలు చుట్టుముడతాయని చెబుతున్నాయి. రోజుకు 7- 8 గంటలు పడుకోవడం ఆరోగ్యకరమనీ, అంతకుమించితే.. మంచిదికాదనీ హెచ్చరిస్తున్నాయి. నిద్రలేమి మాత్రమే కాదు.. అతినిద్ర కూడా అనర్థమేనని పలు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. పరిమితికి మించి పడుకున్నా.. లేనిపోని రోగాలు చుట్టుముడతాయని చెబుతున్నాయి. రోజుకు 7- 8 గంటలు పడుకోవడం ఆరోగ్యకరమనీ, అంతకుమించితే.. మంచిదికాదనీ హెచ్చరిస్తున్నాయి.గుండెకు చేటు: అతి నిద్ర.. గుండెకు చేటు చేస్తుందని అమెరికన్ వాస్ట్ అసోసియేషన్ చెబుతున్నది. ఈ సంస్థ జర్నల్లో ప్రచురితమైన ఒక పరిశోధన ప్రకారం.. అతిగా నిద్రపోయే వ్యక్తుల్లో గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజుకు తొమ్మిది గంటలు నిద్రపోయేవారిని.. కరోనరీ ఆర్టరీతోపాటు హార్ట్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు చుట్టుముడతాయి.వెన్నునొప్పి: ఎక్కువసేపు పడుకొని ఉండటం వల్ల వెన్ను సమస్యలు పలకరిస్తాయి. ఇక పడుకొనే పొజిషన్ సరిగ్గా లేకుంటే.. సమస్యలు తీవ్రతరం అవుతాయి. కండరాలు కూడా అలసటకు గురవుతాయి. ఎక్కువసేపు పడుకోవడం వల్ల శరీర బరువు నియంత్రణ కోల్పోతుందట. దాంతో బరువు పెరిగే అవకాశం ఉన్నదనీ, కాలక్రమేణా.. అది ఒబేసిటీకి దారితీస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. తలనొప్పి: అతిగా నిద్రపోయేవారిని తలనొప్పి వేధిస్తుంది. ఎక్కువ సమయం నిద్రలోనే ఉండటం వల్ల 'సెరెటోనిన్' స్థాయులు తగ్గుతాయి. మెదడులో ఉత్పత్తయ్యే ఈ హార్మోన్.. మనిషి మానసిక స్థితితోపాటు గ్రహణ శక్తి, నేర్చుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి నియంత్రణలో కీలకంగా ఉంటుంది. ఈ సెరెటోనిన్ స్థాయులు బ్యాలెన్స్డ్‌గా లేకుంటే.. మైగ్రెయిన్ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. మధుమేహం: అతిగా నిద్రపోవడం వల్ల టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువ. నిద్రలేమి, అతినిద్ర.. రెండూ మనిషిలో బలహీనమైన గ్లూకోజ్ టాలెరెన్స్‌కు దారితీస్తాయని ఒక అధ్యయనం వెల్లడించింది. అంతేకాకుండా.. అతినిద్ర వల్ల రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించే శక్తి కూడా క్షీణిస్తుంది. ఇవేకాకుండా, ఎక్కువ సమయం నిద్రపోవడం వల్ల శరీరంలో 'కాగ్నిటివ్ ఫంక్షనింగ్' తగ్గుతుంది. ఇది మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అధిక సమయం పడుకొనే ఉండటం వల్ల డిప్రెషన్, అలసటకు గురయ్యే ప్రమాదం ఉన్నదని పలు అధ్యయనాల్లో తేలింది. రాత్రిపూట తొమ్మిది గంటలకు పైగా నిద్రపోయేవారు.. ఉదయాన్నే లేవడానికి బద్ధకిస్తారు. దాంతో రోజంతా అలసటగానే ఫీలవుతుంటారు.

# కిడ్నీలను కాపాడుకుందాం చలికాలం.



. కిడ్నీలకు కీడు తెస్తుంది. చల్లని వాతావరణం.. మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శీతకాలంలో రోగనిరోధక శక్తి తగ్గిపోవడం.. కిడ్నీల పనితీరును మరింత దెబ్బతీస్తుంది. 'చలి'లో దాహం వేయకపోవడం, నీళ్లు తక్కువగా తీసుకోవడం కూడా.. మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. చలికాలం.. కిడ్నీలకు కీడు తెస్తుంది. చల్లని వాతావరణం.. మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శీతకాలంలో రోగనిరోధక శక్తి తగ్గిపోవడం.. కిడ్నీల పనితీరును మరింత దెబ్బతీస్తుంది. 'చలి'లో దాహం వేయకపోవడం, నీళ్లు తక్కువగా తీసుకోవడం కూడా.. మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. ఈ క్రమంలో కిడ్నీలను కాపాడుకోవాలంటే.. ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, కొన్ని పదార్థాలను దూరం పెట్టాల్సిన అవసరం ఉన్నది.వేసవి, వర్షాకాలంతో పోలిస్తే.. చలికాలంలో రక్తపోటు అధికంగా ఉంటుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో సమర్పించిన కొత్త పరిశోధన చెబుతున్నది. దీని అధిక రక్తపోటు.. కిడ్నీలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. మూత్రపిండాల్లోని రక్తనాళాలపై అధిక ఒత్తిడి పడి.. బలహీనంగా మారిపోతాయి. క్రమంగా కిడ్నీలు పనిచేయకుండా పోతాయి. కాబట్టి, ఆహారంలో ఉప్పును తగ్గించాలి. బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవాలి.చలికాలంలో తీపి పదార్థాలపైకి మనసు ఎక్కువగా మళ్లుతుంది. కాఫీలు, టీలు తాగడం కూడా పెరుగుతుంది. ఈ రెండు కారణాలతో రక్తంలో చక్కెర స్థాయులు అదుపు తప్పుతాయి. కిడ్నీలు దెబ్బతిని.. 'డయాబెటిక్ నెఫ్రోపతీ' అనే పరిస్థితికి దారితీస్తుంది. ఫలితంగా.. రక్తంలోని వ్యర్థాలను వడపోసే సామర్థ్యం తగ్గిపోతుంది. ఇది దీర్ఘకాలికంగా కొనసాగితే.. కిడ్నీలు పనిచేయకుండా పోతాయి. కాబట్టి, ఈకాలంలో తీపిని దూరం పెట్టడమే క్షేమం.శీతకాలంలో చెమట తక్కువగా పడుతుంది. దాంతో చెమట రూపంలో బయటికి వెళ్లిపోవాల్సిన సోడియం.. మూత్రంలో కలిసిపోతుంది. ఫలితంగా.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ సమస్య నుంచి బయటపడేందుకు నిత్యం వ్యాయామం తప్పనిసరి. ఒళ్లంతా చెమట పట్టేలా.. వ్యాయామం చేయడం మంచిది.చలికాలంలో జలుబు, దగ్గు, తుమ్ములు, జ్వరాలు.. ఇలా అనేక ఆరోగ్య సమస్యలు పలకరిస్తాయి. వాటి నుంచి బయటపడేందుకు ట్యాబ్లెట్లను ఆశ్రయిస్తుంటారు చాలామంది. అయితే, కొన్నిరకాల మందులు కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతాయి. కిడ్నీలకు రక్తప్రసరణను తగ్గిస్తాయి.




అందుకే.. చిన్నచిన్న సమస్యలకూ మాత్రలు వేసుకోవడం తగ్గించాలి.

## వీటిని తినాల్సిందే..

ఒమేగా-3 కొవ్వులు అధికంగా ఉండే సాల్మన్, ట్యూనా చేపలను తినడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుందని 'నేషనల్ కిడ్నీ ఫౌండేషన్' అధ్యయనం చెబుతున్నది. వీటి వల్ల రక్తంలో కొవ్వు స్థాయులు, అధిక రక్తపోటు తగ్గి.. మూత్రపిండాలపై ఒత్తిడి తగ్గుతుంది.సిట్రస్ జాతి పండ్లు.. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగిస్తాయి. మూత్రనాళాలను సంరక్షిస్తాయి.పొటాషియం అధికంగా ఉండే చిలగడ దుంపలు.. శరీరంలో సోడియం స్థాయులను సమతుల్యం చేస్తాయి. మూత్రపిండాలపై సోడియం ప్రభావాన్ని తగ్గిస్తాయి.నీటి శాతం ఎక్కువగా ఉండే దోసకాయలు.. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంతోపాటు మూత్ర పిండాలను హైడ్రేటెడ్‌గా ఉంచడంలోనూ ముందుంటాయి

# రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్..



ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్..! అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది.

## ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్..!

అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది.అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు- పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది.గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# క్యాల్షియం అధికంగా లభించే ఆహారాలు ఇవే..



పాలను తాగకపోతే వీటిని తినండి చాలు..! క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచడంలో సహాయం చేస్తుంది. కండరాలు, కణాలు, నాడులు సరిగ్గా పనిచేసేందుకు కూడా ఇది దోహదపడుతుంది. కనుకనే మనం రోజుకు కనీసం 1000 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను తీసుకోవాల్సి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచడంలో సహాయం చేస్తుంది. కండరాలు, కణాలు, నాడులు సరిగ్గా పనిచేసేందుకు కూడా ఇది దోహదపడుతుంది. కనుకనే మనం రోజుకు కనీసం 1000 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను తీసుకోవాల్సి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. క్యాల్షియం మనకు ప్రధానంగా పాలు, పాల సంబంధ పదార్థాల నుంచి వస్తుంది. అయితే పాలను తాగడం ఇష్టం లేని వారు, లాక్టోజ్ పడనివారు ఆహారంలో పాలకు బదులుగా క్యాల్షియం కోసం కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. దీంతో క్యాల్షియంతోపాటు ఇతర విటమిన్లు, మినరల్స్ కూడా లభిస్తాయి.

## అంజీర్ పండ్లు..

అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను అర కప్పు తింటే చాలు మనకు సుమారుగా 121 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. ఈ పండ్లలో పొటాషియం, ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి కండరాల పనితీరును, గుండె కొట్టుకోవడాన్ని నియంత్రించడం వంటి పలు పనుల్లో సహాయం చేస్తాయి. అంజీర్ పండ్ల ద్వారా మెగ్నిషియం కూడా మనకు లభిస్తుంది. దీని వల్ల రాత్రిపూట కాలి పక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. కండరాల ఆరోగ్యం మెరుగు పడుతుంది.

## నారింజ..

ఒక పెద్ద నారింజ పండులో సుమారుగా 74 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. ఈ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. క్యాలరీలు కూడా తక్కువగానే లభిస్తాయి. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారు కూడా నారింజ పండ్లను తినవచ్చు. దీంతోపాటు ఎముకలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

## చేపలు..

చేపలను 120 గ్రాములు తీసుకుంటే 351 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. మెదడు, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే విటమిన్ బి12 కూడా మనకు చేపల ద్వారా ఎక్కువగానే లభిస్తుంది. క్యాల్షియం ఎముకల్లోకి ప్రవేశించడానికి తోడ్పడే విటమిన్ డి సైతం చేపల ద్వారా మనకు లభిస్తుంది. కనుక చేపలను వారంల కనీసం 2 సార్లు తింటే ఎంతో మేలు జరుగుతుంది.

## బెండకాయ..

బెండకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. వీటిని ఒక కప్పు తింటే మనకు సుమారుగా 82 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. బెండకాయల్లో విటమిన్ బి6, ఫోలేట్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## టోఫు..

ప్రోటీన్‌తోపాటు క్యాల్షియంతో నిండిన టోఫు శాకాహారులకు ఎంతగానో మేలు చేస్తుంది. సగం కప్పు టోఫులో 434 మిల్లీగ్రాముల క్యాల్షియం ఉంటుంది. కనుక క్యాల్షియంకు టోఫు చక్కని వనరు అని చెప్పవచ్చు. అలాగే బాదంపప్పులను తినడం వల్ల కూడా మనకు క్యాల్షియం లభిస్తుంది. ఆరోగ్యానికి మేలు చేసే నట్స్‌లో బాదం పప్పు ఒకటి. 30 గ్రాముల బాదంపప్పును తింటే సుమారుగా 75 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. వీటిని పొట్టు తీసి తినడం మంచిది. బాదంపప్పులో విటమిన్ ఇ, పొటాషియం కూడా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవచ్చు.

# రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో అవకాడోలను తింటే ఏం జరుగుతుందంటే..?



మార్కెట్‌లో మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవకాడోలు కూడా ఒకటి. ఇవి ఎక్కువగా మనకు సూపర్ మార్కెట్‌లలో లభిస్తాయి. ఇవి ధర కాస్త ఎక్కువే ఉంటాయి. మార్కెట్‌లో మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవకాడోలు కూడా ఒకటి. ఇవి ఎక్కువగా మనకు సూపర్ మార్కెట్‌లలో లభిస్తాయి. ఇవి ధర కాస్త ఎక్కువే ఉంటాయి. కానీ ఈ పండ్లు అందించే ప్రయోజనాలు బోలెడు అనే చెప్పాలి. అవకాడోలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. అవకాడోలు మనకు పోషణను అందిస్తాయి. రోగాలను నయం చేస్తాయి. ఇంకా ఎన్నో లాభాలను అందిస్తాయి. అవకాడోలను నేరుగా తినవచ్చు. లేదా స్మూతీలు, సలాడ్స్ రూపంలోనూ తీసుకోవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## కొలెస్ట్రాల్ స్థాయిలు..

అవకాడోలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా తినాల్సి ఉంటుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసిపోరు. అలాగే ఈ పండ్లలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా ఓలియిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

## అధిక బరువు తగ్గుతారు..

అవకాడోలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 7 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా ఉంటుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అవకాడోలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 485 మిల్లీగ్రాముల మేర పొటాషియం లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడులు సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. దీంతో కాలి పిక్కలు పట్టుకుపోకుండా చూడవచ్చు. నొప్పులు కూడా తగ్గుతాయి.

## రోగ నిరోధక శక్తికి..

ఒక మీడియం సైజు అవకాడోను తినడం వల్ల విటమిన్ కె సమృద్ధిగా లభిస్తుంది. ఇది మనకు రోజుకు కావల్సిన విటమిన్ కె లో 20 శాతంతో సమానం. విటమిన్ కె గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం అవకుండా రక్తం గడ్డ కట్టేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. తరచూ అవకాడోలను తినడం వల్ల ఎముకలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. అవకాడోలలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలతో సుమారుగా 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. దీంతోపాటు చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కనుక అవకాడోలను రోజూ తింటుంటే అనేక విధాలుగా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.